పోరు తెలంగాణ
పత్రిక ప్రకటనల కోసం
మరియు
చందాదారులుగా
చేరండి చేర్పించండి
వివరాలకు
సంప్రదించండి సెల్
8555918136

# పోరు తెలంగాణ

డిజిటల్ తెలుగు దినపత్రిక

రిపోర్టర్లు కావలెను
పోరు తెలంగాణ
తెలుగు పత్రికా రంగంలో మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ఆదరణ పొందుతున్న
పోరు తెలంగాణ తెలుగు పత్రికకు జిల్లా వారిగా స్టాఫ్ రిపోర్టర్లు,
నియోజకవర్గాల వారిగా ఆర్.సి. ఇంచార్జీలు
మండలాల వారిగా విలేకరులు కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత, కొత్తవారికి అవకాశం ఉంటుంది.
R.N.I. No. TEL TEL/2014/57720
PORU TELANGANA Telugu Daily
పోరు తెలంగాణ
మరిన్ని వివరాలకు సంప్రదించండి
9440019875, 8555918136

కరీంనగర్ సంపుటి : 11 సంచిక : 322 బుధవారం 15- 04 - 2026 ఎడిటర్ : కొండ ప్రవీణ్ కుమార్ పేజీలు : 04 వెల : 04

## అమెరికా రూల్స్ బ్రేక్ చేసి ముందుకొచ్చిన నౌకలను పేల్చేస్తాం

- పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు పరాకాష్టకు చేరాయి. ఇరాన్‌పై అమెరికా విధించిన నౌకాదళ దిగ్బంధం ఏప్రిల్ 13, 2026 నుండి అమలులోకి వచ్చిన నేపథ్యంలో, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అత్యంత కఠినమైన హెచ్చరికలు జారీ చేశారు.



పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు పరాకాష్టకు చేరాయి. ఇరాన్‌పై అమెరికా విధించిన నౌకాదళ దిగ్బంధం ఏప్రిల్ 13, 2026 నుండి అమలులోకి వచ్చిన నేపథ్యంలో, అమెరికా అధ్యక్షుడు మిగతా 2లో

## 'అందుకే శాంతి చర్చలు విఫలం': నెతన్యాహు

- ఇస్లామాబాద్‌లో జరిగిన సుదీర్ఘ శాంతి చర్చల అనంతరం అమెరికా ప్రతినిధి బృందం అక్కడి నుంచి వెళ్లిపోయింది.



ఇస్లామాబాద్‌లో జరిగిన సుదీర్ఘ శాంతి చర్చల అనంతరం అమెరికా ప్రతినిధి బృందం అక్కడి నుంచి వెళ్లిపోయింది. ఆ తరువాత అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్‌తో జరిపిన మిగతా 2లో

## మరో టెన్షన్.. నార్త్ కొరియా క్షిపణుల ప్రయోగం

- ప్రపంచవ్యాప్తంగా ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న వేళ ఉత్తర కొరియా ం మరో ప్రయోగం చేసింది.
- తమ దేశానికి చెందిన "చోయ్ హ్యోన్" అనే యుద్ధనౌక నుంచి రెండు స్ట్రాటజిక్ క్రూయిజ్ క్షిపణులు, మూడు యాంటీ-వార్‌షిప్ క్షిపణులను ప్రయోగించింది.



ప్రపంచవ్యాప్తంగా ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న వేళ ఉత్తర కొరియా మరో ప్రయోగం చేసింది. తమ దేశానికి చెందిన "చోయ్ హ్యోన్" అనే యుద్ధనౌక నుంచి రెండు స్ట్రాటజిక్ మిగతా 2లో

## ముస్లింలను ఓట్ల కోసం వాడుకుని వదిలేయడం మమతాకు అలవాటు



- పశ్చిమ బెంగాల్‌లో బీజేపీ బలపడటానికి ముఖ్యమంత్రి మమతా బెనర్జీనే కారణమని, ముస్లింలను ఓట్ల కోసం వాడుకుని వదిలేసే (యూజ్ అండ్ త్రో) విధానాన్ని ఆమె అనుసరిస్తారని ఏఐఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ తీవ్ర ఆరోపణలు చేశారు.
- ఎన్డీటీవీకి ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.
- ముస్లిం ఓట్లను చీల్చి బీజేపీకి మేలు చేస్తున్నారనే విమర్శలను ఎదుర్కొంటున్న ఒవైసీ, ఆ మరక తమకు కాదని, మమతాకే అంటుతుందని స్పష్టం చేశారు.'

పశ్చిమ బెంగాల్‌లో బీజేపీ బలపడటానికి ముఖ్యమంత్రి మమతా బెనర్జీనే కారణమని, ముస్లింలను ఓట్ల కోసం వాడుకుని వదిలేసే (యూజ్ అండ్ త్రో) విధానాన్ని మిగతా 2లో

## ఆ నల్లికుట్లోళ్లను గోతిలో

# పాతి పెట్టండి

- దళిత బిడ్డ బడ్జెట్ ప్రవేశపెడితే చూడలేకపోతున్నారు
- అంబేద్కర్ వల్లే తెలంగాణ ఏర్పాటు
- గత ప్రభుత్వంలో దళితులంటే ఓర్వలేదు
- వారిని గోతిలో పెట్టే బాధ్యత మీదే

- రక్తం చిందకుండా యుద్ధాన్ని గెలవచ్చని మహాత్మాగాంధీ నిరూపిస్తే, ఆ గొప్ప దేశాన్ని అద్భుతంగా పరిపాలించి ప్రపంచ దేశాలకే ఆదర్శంగా నిలుపొచ్చవచ్చని నిరూపించింది డా.బిఆర్ అంబేద్కర్ అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.
- దళితులు, గిరిజనులు, ఆదివాసీలు, బలహీన వర్గాలు, మైనారిటీలు, మహిళలకు సమాన అవకాశాలు ఇవ్వడం ద్వారా ఈ దేశాన్ని అభివృద్ధి వైపు నడపవచ్చని చెప్పిన మార్గదర్శి, ప్రపంచ మేధావి అంబేద్కర్ అన్నారు.
- ఈ దేశానికి రెండు కళ్లలో ఒకటి మహాత్మగాంధీ అయితే మరో కన్ను డా.బిఆర్ అంబేద్కర్ అన్నారు.
- రాజ్యాంగ నిర్మాత డా.బిఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఇవాళ ట్యాంక్ బండ్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి మంత్రులతో కలిసి సీఎం పూలమాల వేసి నివాళి అర్పించారు.
- విద్య ఒక్కటే అన్ని సమస్యలకు పరిష్కారం చూపుతుందని, ఈ విద్య ద్వారానే సమాజంలో సముచిత స్థానం, గౌరవం ఇస్తుందని సంపూర్ణంగా నమ్మారన్నారు.
- ప్రపంచ దేశాలలోని పేరెన్నిక గల యూనివర్సిటీల్లో చదివి వచ్చిన అంబేద్కర్ ఆలోచన విధానమే ఇవాళ భారతదేశం ఆలోచన అన్నారు.




రక్తం చిందకుండా యుద్ధాన్ని గెలవచ్చని మహాత్మాగాంధీ నిరూపిస్తే, ఆ గొప్ప దేశాన్ని అద్భుతంగా పరిపాలించి ప్రపంచ దేశాలకే ఆదర్శంగా నిలుపొచ్చవచ్చని నిరూపించింది డా.బిఆర్ అంబేద్కర్ అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. దళితులు, గిరిజనులు, ఆదివాసీలు, బలహీన వర్గాలు, మైనారిటీలు, మహిళలకు సమాన అవకాశాలు ఇవ్వడం ద్వారా మిగతా 2లో

## రాష్ట్రంలో రేపు కరువొస్తే కారణం రేవంత్ రెడ్డే



- తెలంగాణ రాష్ట్రంలో భవిష్యత్తులో కరువు వస్తే, అందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , కాంగ్రెస్ పార్టీయే కారణమవుతారని మాజీ మంత్రి జీవన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు.
- జగిత్యాలలోని బీఆర్ఎస్ నేత హరిచరణ్ రావు ఆహ్వానం మేరకు ఆయన నివాసంలో అల్పాహారం చేసిన అనంతరం జీవన్ రెడ్డి మీడియాతో మాట్లాడారు
- ప్రాణహిత నదీ జలాలను వినియోగించుకోవాలంటే తుమ్మిడిహెట్టి దగ్గర బ్యారేజీ నిర్మాణం చేపట్టాలని, కానీ ఆ దిశగా రేవంత్ ప్రభుత్వానికి చొరవ లేదని జీవన్ రెడ్డి విమర్శించారు.

తెలంగాణ రాష్ట్రంలో భవిష్యత్తులో కరువు వస్తే, అందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , కాంగ్రెస్ పార్టీయే కారణమవుతారని మాజీ మంత్రి జీవన్ రెడ్డి మిగతా 2లో

## ఢిల్లీ-డెహ్రాడూన్ ఎక్స్‌ప్రెస్‌వేను

# ప్రారంభించిన ప్రధాని మోదీ

### దేశ నిర్మాణంలో అంబేద్కర్ కృషి స్ఫూర్తిదాయకం

- డాక్టర్ భీమ్ రావ్ రాంజీ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ నివాళులు అర్పించారు.
- దేశ నిర్మాణంలో అంబేద్కర్ కృషి స్ఫూర్తిదాయకమని కొనియాడారు.
- న్యాయబద్ధమైన, ప్రగతిశీల సమాజాన్ని నిర్మించేందుకు బాబాసాహెబ్ జీవితం, కృషి తరతరాలకు స్ఫూర్తినిస్తున్నాయని ప్రశంసించారు.



డాక్టర్ భీమ్ రావ్ రాంజీ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ నివాళులు అర్పించారు. దేశ నిర్మాణంలో అంబేద్కర్ కృషి స్ఫూర్తిదాయకమని మిగతా 2లో

## డీలిమిటేషన్' ముప్పు ముంగిట ఉంది.. తమిళనాడుకు ద్రోహం చేస్తే ఊరుకోం



- దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం..
- ఉమ్మడి పోరాటానికి పిలుపు..
- ప్రస్తుతం సౌత్ రాష్ట్రాల్లో డీలిమిటేషన్ పై జోరుగా ప్రచారం సాగుతోంది.

ప్రస్తుతం సౌత్ రాష్ట్రాల్లో డీలిమిటేషన్ పై జోరుగా ప్రచారం సాగుతోంది. ఈ క్రమంలో తమిళనాడు ముఖ్యమంత్రి ఎం.కె. స్టాలిన్ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. నియోజకవర్గాల పునర్విభజన అంశం ఇప్పుడు తమిళనాడు గుమ్మం వరకు చేరుకుందని, ఇది రాష్ట్ర భవిష్యత్తుకు పెను ప్రమాదమని హెచ్చరిస్తూ ఆయన మిగతా 2లో

## ప్రజా పాలన అంటే ఆర్టిజన్లపై

# ఎస్మా ప్రయోగించడమా?

### రేవంత్ సర్కారు దళితులకు అన్యాయం చేస్తోంది

- సమ్మె బాట పట్టిన ఉద్యోగులపై ఎస్మా ప్రయోగిస్తామనడం ప్రభుత్వ బెదిరింపులకు నిదర్శనమని, ఆర్టిజన్లపై ఎస్మా ప్రయోగించడం ప్రజా పాలన అవుతుందా అని రాష్ట్ర ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు ప్రశ్నించారు.
- ఆర్టిజన్ల డిమాండ్లను వెంటనే పరిష్కరించకుంటే వారి పక్షాన బీఆర్ఎస్ ప్రత్యక్ష పోరాటానికి దిగుతుందని, ఆ తర్వాత జరిగే పరిణామాలకు ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు.



సమ్మె బాట పట్టిన ఉద్యోగులపై ఎస్మా ప్రయోగిస్తామనడం ప్రభుత్వ బెదిరింపులకు నిదర్శనమని, ఆర్టిజన్లపై ఎస్మా ప్రయోగించడం ప్రజా పాలన అవుతుందా అని రాష్ట్ర ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు ప్రశ్నించారు. ఆర్టిజన్ల డిమాండ్లను వెంటనే పరిష్కరించకుంటే మిగతా 2లో

## ఆర్టీసీ సమస్యలను పరిష్కరించుకుందాం.. సమ్మె వద్దు



- ఆర్టీసీ సంస్థను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని, ప్రస్తుత పరిస్థితుల్లో సమ్మెకు వెళ్లడం సరైన నిర్ణయం కాదని తెలంగాణ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.
- కార్మికుల సమస్యలను సామరస్యపూర్వకంగా పరిష్కరించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆయన స్పష్టం చేశారు.

ఆర్టీసీ సంస్థను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని, ప్రస్తుత పరిస్థితుల్లో సమ్మెకు వెళ్లడం సరైన మిగతా 2లో

## అంబేద్కర్ ను కాంగ్రెస్

# రాజకీయాలకు వాడుకుంది

- అంబేద్కర్ కొందరి వాడు కాదు.. అందరి వాడు
- కాంగ్రెస్ వైఫల్యాలపై పోరాట కార్యాచరణ
- అంబేద్కర్‌కు గౌరవం ఇవ్వలేదు...
- మూసి కాంట్రాక్టు ఎస్సీ, ఎస్టీ, బీసీలకు ఇస్తారా...

- కాంగ్రెస్, బీజేపీ దొందూ దొందే..
- ఎక్కడ డిక్లరేషన్ ఇచ్చారో అక్కడే సభలు
- ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ పేరిట కాంగ్రెస్ సర్కారు చేసిన మోసాన్ని ఎండగడుదాం : కేటీఆర్
- ఎన్నికల గెలుపు కోసం కాంగ్రెస్ పార్టీ అలవిగాని హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు.
- ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ పేరిట బడుగు, బలహీన వర్గాల ప్రజలను వంచించిందని మండిపడ్డారు.
- అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆ మహనీయుడి స్మృతివనంలో జరిగిన జయంతి వేడుకల్లో కేటీఆర్ పాల్గొని నివాళులు అర్పించారు.
- కాంగ్రెస్ సర్కారు తీరుపైన, ఆ సర్కారు ఎస్సీ, ఎస్టీలను మోసం చేసిన తీరుపైన ఆగ్రహం వ్యక్తంచేశారు.



ఎన్నికల గెలుపు కోసం కాంగ్రెస్ పార్టీ అలవిగాని హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ పేరిట బడుగు, బలహీన వర్గాల ప్రజలను వంచించిందని మండిపడ్డారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆ మహనీయుడి స్మృతివనంలో జరిగిన జయంతి వేడుకల్లో కేటీఆర్ పాల్గొని నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ సర్కారు తీరుపైన, ఆ సర్కారు మిగతా 2లో

## గనుల రంగంలో సంస్కరణల అమలు



- పారదర్శకంగా వేలం విధానం తీసుకొచ్చాం
- దేశ వ్యాప్తంగా క్రిటికల్ మినరల్స్‌కు డిమాండ్
- ఉపకరణాల స్క్రాప్ నుంచి రీసైక్లింగ్‌పై దృష్టి పెట్టాం
- క్రిటికల్ మినరల్ బ్లాక్స్ వేలంలో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

గనుల రంగంలో అనేక సంస్కరణలను అమలు చేస్తున్నామని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. మిగతా 2లో

## అమెరికా రూల్స్ బ్రేక్ చేసి ముందుకొచ్చిన నౌకలను పేల్చేస్తాం

డొనాల్డ్ ట్రంప్ అత్యంత కఠినమైన హెచ్చరికలు జారీ చేశారు.ఇరాన్ రేవుల వద్ద అమెరికా విధించిన దిగ్బంధాన్ని ఉల్లంఘించి ఏ నౌక బయటకు వచ్చినా, లేదా తమ నౌకాదళం సమీపంలోకి వచ్చినా వాటిని తక్షణమే "ఖతం" చేస్తామని ట్రంప్ స్పష్టం చేశారు. ఈ మేరకు ఆయన తన 'ట్రూత్ సోషల్' వేదికగా హెచ్చరించారు. పర్షియన్ గల్ఫ్, హార్ముజ్ జలసంధిలో నౌకల రాకపోకలను అడ్డుకునే హక్కు ఏ దేశానికీ లేదని ఐక్యరాజ్యసమితికి చెందిన అంతర్జాతీయ మారిటైమ్ ఆర్గనైజేషన్ పేర్కొంది. అయితే, హార్ముజ్ జలసంధి తన ప్రాదేశిక జలాల్లోనే ఉందని, తమ షరతులకు అంగీకరిస్తేనే చర్చలకు వస్తామని ఇరాన్ ప్రతినిధి మహమ్మద్ ఫతాలీ స్పష్టం చేశారు.అమెరికా-ఇరాన్ మధ్య కుదిరిన తాత్కాలిక కాల్పుల విరమణ ప్రస్తుతం కొనసాగుతోందని, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని పాకిస్తాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ తెలిపారు. ఇస్లామాబాద్‌లో జరిగిన శాంతి చర్చలు విఫలమైనప్పటికీ, చర్చలు కొనసాగే అవకాశం ఉందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. హార్ముజ్ జలసంధి గుండా ప్రపంచ చమురు రవాణాలో 20 శాతం జరుగుతుంది. ఈ ప్రాంతంలో ఉద్రిక్తతల వల్ల చమురు ధరలు ఆకాశాన్ని తాకే ప్రమాదం ఉందని రష్యా మరియు చైనా ఆందోళన వ్యక్తం చేశాయి. పశ్చిమాసియా యుద్ధాన్ని ఖండిస్తూ పోప్ లియో చేసిన వ్యాఖ్యలను ట్రంప్ విమర్శించగా, ఇటలీ ప్రధాని జార్జియా మెలోని ట్రంప్ వ్యాఖ్యలను తప్పుబట్టారు. శాంతిని కోరుకునే హక్కు పోప్‌కు ఉందని ఆమె సమర్థించారు. మరోవైపు, దక్షిణ లెబనాన్‌లోని కీలక పట్టణం 'బింట్ జ్బెయిల్'ను ఇజ్రాయెల్ సైన్యం చుట్టుముట్టింది. వారం రోజుల్లో 100 మందికి పైగా హిజ్బుల్లా ఫైటర్లను హతమార్చినట్లు ఇజ్రాయెల్ ప్రకటించింది. అంతర్జాతీయ సమాజం శాంతి చర్చలు జరపాలని కోరుతున్నప్పటికీ, ట్రంప్ సర్కార్ ఇరాన్ విషయంలో రాజీ లేని ధోరణిని ప్రదర్శిస్తోంది. ఇది ప్రపంచవ్యాప్తంగా ఇంధన సంక్షోభానికి దారితీసే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు.

## 'అందుకే శాంతి చర్చలు విఫలం': నెతన్యాహు

టెలిఫోన్ సంభాషణలోని విషయాలను..ఇజ్రాయెల్ ప్రధానమంత్రి బెంజమిన్ నెతన్యాహు మంత్రివర్గ సమావేశంలో వెల్లడించారు. "నేను ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్‌తో మాట్లాడాను. ఆయన ఇస్లామాబాద్ నుంచి తిరిగి వస్తున్న విమానంలో నుంచి నాకు ఫోన్ చేశారు. ఈ ప్రభుత్వం ప్రతిరోజూ చేసే విధంగానే, ఆయన చర్చల పురోగతి గురించి నాకు వివరంగా నివేదించారు. ఈ సందర్భంలో.. చర్చలు విఫలం గురించి తెలియజేశారు" అని నెతన్యాహు పేర్కొన్నారు.సుదీర్ఘ చర్చలు విఫలం కావడానికి ప్రధాన కారణం.. ఇరాన్ ఒప్పందాన్ని పాటించకపోవడమే. ఒప్పందం ప్రకారం.. ఇరాన్ వెంటనే కాల్పుల విరమణ చేయాలి, హోర్ముజ్ జలసంధిని తెరవాలి. అయితే.. ఇరాన్ ఈ నిబంధనలను అమలు చేయలేదు. అందువల్ల, అమెరికా ఈ పరిస్థితిని అంగీకరించలేక చర్చల నుంచి వెనక్కి తగ్గిందని తెలిపారు.ఇరాన్ ఈ ఒప్పందాన్ని ఉల్లంఘించడంతో, అమెరికా ఇరాన్‌పై నౌకాదళ నిర్బంధం విధించాలని నిర్ణయించింది. ఈ నిర్ణయానికి ఇజ్రాయెల్ పూర్తిగా మద్దతు ఇస్తోందని నేతన్యాహు స్పష్టం చేశారు. అంతే కాకుండా.. ఇజ్రాయెల్ - అమెరికా మధ్య ఉన్న సమన్వయం ఇప్పటివరకు ఎప్పుడూ లేనంతగా బలంగా ఉందని ఆయన పేర్కొన్నారు.ఇరాన్ విదేశాంగ మంత్రి సయ్యద్ అబ్బాస్ అరఘ్చి (ూఎఝం ూతీఝుస్త్రప్త్రఎప్ట్రఉ) ప్రకారం.. ఈ చర్చల సమయంలోనే నేతన్యాహు వాన్స్‌కు ఫోన్ చేయడం వల్ల చర్చల దృష్టి మారిపోయిందని ఆరోపించారు. ఆయన అభిప్రాయం ప్రకారం.. అమెరికా చర్చల ద్వారా సాధించలేనిది యుద్ధం ద్వారా సాధించాలని ప్రయత్నిస్తోంది.మొత్తం మీద.. ఈ ఘటన అమెరికా, ఇజ్రాయెల్ - ఇరాన్ మధ్య ఉన్న ఉద్రిక్తతలను మరింత పెంచింది. శాంతి చర్చలు విఫలమవడం వల్ల ప్రాంతీయ స్థిరత్వంపై ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉంది.

## మరో టెన్షన్.. నార్త్ కొరియా క్షిపణుల ప్రయోగం

క్రూయిజ్ క్షిపణులు, మూడు యాంటీ-వార్‌షిప్ క్షిపణులను ప్రయోగించింది. ఈ ప్రయోగాన్ని ఉత్తర కొరియా అధ్యక్షుడు కిమ్‌జోంగ్ స్వయంగా పరిశీలించారు.ఈ క్షిపణి పరీక్షలు విజయవంతమైనట్లు ఉత్తర కొరియా అధికారిక మీడియా తెలిపింది. క్రూయిజ్ క్షిపణులు సుమారు 7,869 నుంచి 7,920 సెకన్లపాటు ప్రయాణించగా, యాంటీ-వార్‌షిప్ క్షిపణులు 1,960 నుంచి 1,973 సెకన్లపాటు గాల్లో ప్రయాణించాయని పేర్కొంది. ఎల్లో సీ మీదుగా ముందుగా నిర్దేశించిన మార్గంలో ప్రయాణించి అత్యంత ఖచ్చితత్వంతో లక్ష్యాలను ఛేదించాయని తెలిపింది.ఈ విన్యాసం యొక్క ప్రధాన లక్ష్యం సమీకృత ఆయుధ నియంత్రణ వ్యవస్థను మరియు మెరుగైన యాంటీ-జామింగ్ నావిగేషన్ వ్యవస్థను పరీక్షించడం, అలాగే సిబ్బందికి ప్రయోగాలపై అవగాహన కల్పించడమేనని. కాగా ఇటీవల నార్త్ కొరియా ప్రపంచానికి తన ఆయుధ శక్తిని ప్రదర్శించేలా వరుసగా క్షిపణులను ప్రయోగం చేస్తుంది. ఈ ఏడాదిలో ఇప్పటి వరకు దాదాపు 10కి పైగా క్షిపణులను ప్రయోగించింది. వీటిలో అధికంగా బాలిస్టిక్, క్రూయిజ్, మరియు హైపర్‌సోనిక్ క్షిపణులు అధికంగా ఉన్నాయి.

## ముస్లింలను ఓట్ల కోసం వాడుకుని వదిలేయడం మమతాకు అలవాటు

ఆమె అనుసరిస్తారని ఏఐఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ తీవ్ర ఆరోపణలు చేశారు. ఎన్డీటీవీకి ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ముస్లిం ఓట్లను చీల్చి బీజేపీకి మేలు చేస్తున్నారనే విమర్శలను ఎదుర్కొంటున్న ఒవైసీ, ఆ మరక తమకు కాదని, మమతాకే అంటుకుంటుందని స్పష్టం చేశారు."బెంగాల్‌లో బీజేపీని బలోపేతం చేసింది మమతా బెనర్జీనే. 1998, 1999లలో బీజేపీ పార్లమెంట్‌లో తొలిసారి గెలవడానికి తృణమూల్ కాంగ్రెస్ సహాయపడింది? ఆ తర్వాత మీరు రైల్వే మంత్రి అయ్యారు. గుజరాత్ అల్లర్లపై దేశమంతా వేలెత్తి చూపుతున్నప్పుడు కూడా మీరు వాజ్‌పేయి కేబినెట్‌లో మంత్రిగా కొనసాగారు. అలాంటి మీరు ఇప్పుడు నాపై వేలెత్తి చూపుతారా?" అని ఒవైసీ ప్రశ్నించారు. ముస్లింలను ఓట్లు వేసే పశువుల్లా చూస్తున్నారని, వారి కోసం మమత చేసిందేమీ లేదని ఆయన దుయ్యబట్టారు.ఇటీవల తృణమూల్ రెబల్ నేత హుమాయూన్ కబీర్‌తో పొత్తు పెట్టుకోవడంపైనా ఒవైసీ స్పందించారు. బీజేపీ నేతలతో సంబంధాలు ఉన్నట్లు హుమాయూన్ మాట్లాడినట్లుగా ఉన్న ఒక 'స్టింగ్ వీడియో' బయటకు రావడంతో ఆయనతో పొత్తును రద్దు చేసుకున్నామని తెలిపారు. ఇప్పుడు హుమాయూన్ తాను తృణమూల్‌లోనే ఉన్నానని చెబుతున్నారని, తన పరిస్థితిని బైలా కోసం ఎదురుచూసే వ్యక్తిలా మార్చారని ఒవైసీ వ్యాఖ్యానించారు. భవిష్యత్తులో ఏ పార్టీతోనూ పొత్తు పెట్టుకోకుండా ఒంటరిగానే పోటీ చేస్తామని ఆయన స్పష్టం చేశారు.

## రాష్ట్రంలో రేపు కరువొస్తే కారణం రేవంత్ రెడ్డే

సంచలన వ్యాఖ్యలు చేశారు.జగిత్యాలలోని బీఆర్ఎస్ నేత హరిచరణ్ రావు ఆహ్వానం మేరకు ఆయన నివాసంలో అల్పాహారం చేసిన అనంతరం జీవన్ రెడ్డి మీడియాతో మాట్లాడారు.ప్రాణహిత నదీ జలాలను వినియోగించుకోవాలంటే తుమ్మిడిహెట్టి దగ్గర బ్యారేజీ నిర్మాణం చేపట్టాలని, కానీ ఆ దిశగా రేవంత్ ప్రభుత్వానికి చొరవ లేదని జీవన్ రెడ్డి విమర్శించారు. ప్రస్తుత పరిస్థితుల్లో మేడిగడ్డ ప్రాజెక్టును పునరుద్ధరించుకోవడం ఒక్కటే మార్గమని, ప్రభుత్వం ఇప్పటికైనా కళ్లు తెరిచి ఆ పనులు పూర్తి చేయాలని సూచించారు. మేడిగడ్డలో రెండు పిల్లర్లు కుంగితే కేసీఆర్ ను దోషిగా చూపారని, కానీ ఆయన తెలంగాణ పునర్నిర్మాణానికి స్ఫూర్తిప్రదాత అని కొనియాడారు. ఇప్పటికే మూడు వ్యవసాయ కాలాలు గడిచిపోయాయని, మేడిగడ్డ పునరుద్ధరణ వీలైనంత త్వరగా చేపట్టకపోతే రైతులకు నష్టం తప్పదన్నారు. భవిష్యత్తులో కరువు వస్తే దానికి జవాబుదారీ సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీయేనని జీవన్ రెడ్డి అన్నారు.

## ఆర్టీసీ సమస్యలను పరిష్కరించుకుందాం.. సమ్మె వద్దు

నిర్ణయం కాదని తెలంగాణ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. కార్మికుల సమస్యలను సామరస్యపూర్వకంగా పరిష్కరించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆయన స్పష్టం చేశారు.గత ప్రభుత్వ బకాయిలైన పీఎఫ్ (రూ. 600 కోట్లు), సీసీఎస్ (రూ. 300 కోట్లు)లను భారీగా తగ్గించామని... 2,978 కొత్త బస్సులను ప్రవేశపెట్టామని తెలిపారు. 1,134 కారుణ్య నియామకాలు పూర్తి చేశామని, కొత్త ఉద్యోగాల భర్తీ తుది దశలో ఉందని వెల్లడించారు. ఇటీవల 2.1% డీఏ అమలు చేశామని, పీఆర్సీ పరిశీలనలో ఉందని పేర్కొన్నారు. ఉచిత బస్సు ప్రయాణం వల్ల 90కి పైగా డిపోలు లాభాల్లో ఉన్నాయని తెలిపారు. ప్రభుత్వంలో ఆర్టీసీ విలీనంపై ఉన్నత స్థాయి కమిటీ అధ్యయనం చేస్తోందని వివరించారు.విలీనం, యూనియన్ల గుర్తింపు మినహా మిగిలిన అన్ని అంశాలపై చర్చలకు తన తలుపులు ఎల్లప్పుడూ తెరిచే ఉంటాయని మంత్రి హామీ ఇచ్చారు. ప్రయాణికుల సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని కార్మికులు సమ్మె ఆలోచన విరమించుకోవాలని ఆయన కోరారు. ప్రభుత్వం 'సంస్థ పరిరక్షణ-ఉద్యోగుల సంక్షేమం-ప్రయాణికుల సౌలభ్యం' అనే లక్ష్యంతో పనిచేస్తోందని తెలిపారు.తమ డిమాండ్లు నెరవేరని పక్షంలో ఏప్రిల్ 22వ తేదీ నుంచి సమ్మెలోకి వెళ్తున్నట్లు ఆర్టీసీ జేఏసీ నిన్న ప్రకటించింది. 21వ తేదీ అర్ధరాత్రి నుంచి ఆర్టీసీ బస్సులు నిలిపి వేస్తామని స్పష్టం చేసింది. 22వ తేదీ తెల్లవారుజాము నుంచి సమ్మెలోకి వెళ్తామని పేర్కొంది. ఈ నేపథ్యంలోనే మంత్రి స్పందించారు.

## గనుల రంగంలో సంస్కరణల అమలు

2014లో బొగ్గు గనులపై సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు తర్వాత నామినేషన్ పద్ధతికి ముగింపు పలికి, పూర్తిగా పారదర్శకమైన వేలం విధానాన్ని తీసుకువచ్చామని గుర్తు చేశారు. హైటెక్స్‌లో సోమవారం నిర్వహించిన క్రిటికల్ మినరల్ బ్లాక్స్ 7వ విడత వేలంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడుతూ గనుల రంగంలో ప్రైవేటు, ప్రభుత్వ సంస్థలకు సమాన అవకాశాలు కల్పిస్తూ పోటీ వాతావరణాన్ని సృష్టించేలా ప్రధాని మోదీ చర్యలు తీసుకున్నారని తెలిపారు. ప్రస్తుతం దేశవ్యాప్తంగా క్రిటికల్ మినరల్స్‌కు డిమాండ్ పెరిగిందని, అందుకే పలు దేశాలతో భారత్ ఒప్పందాలు కుదుర్చుకుందన్నారు. 'క్రిటికల్ మినరల్ మిషన్' పేరుతో రూ.32వేల కోట్లు వెచ్చించి విదేశాల్లో ఉన్న క్రిటికల్ మినరల్స్‌ను భారత్‌కు తీసుకువస్తున్నామన్నారు. దేశంలో క్రిటికల్ మినరల్స్ వనరులు పరిమితంగానే ఉన్నా.. మోదీ ప్రభుత్వం గరిష్ఠంగా వినియోగించేందుకు చర్యలు తీసుకుంటుందన్నారు. అర్బన్ మైనింగ్‌పై దృష్టి సారించడంతోపాటు, ఎలక్ట్రానిక్, ఎలక్ట్రికల్ ఉపకరణాల స్క్రాప్ నుంచి క్రిటికల్ మినరల్స్‌ను రీసైక్లింగ్ చేస్తున్నామన్నారు. అర్బన్ మైనింగ్ ద్వారా దేశానికి అవసరమైన క్రిటికల్ మినరల్స్‌లో 30-40 శాతం తిరిగి పొందే అవకాశముందన్నారు. దేశంలో బొగ్గు ఉత్పత్తి రికార్డు స్థాయికి చేరిందని, వరుసగా రెండేళ్లుగా బిలియన్ టన్నుల ఉత్పత్తి చేరుకున్నామన్నారు. డీలిమిటేషన్, మహిళా రిజర్వేషన్ అంశాలపై కొందరు అపోహలు సృష్టిస్తున్నారని కిషన్‌రెడ్డి విమర్శించారు.

# ఆ నల్లికుట్లోళ్లను గోతిలో పాతి పెట్టండి

ఈ దేశాన్ని అభివృద్ధి వైపు నడపవచ్చని చెప్పిన మార్గదర్శి, ప్రపంచ మేధావి అంబేద్కర్ అన్నారు. ఈ దేశానికి రెండు కళ్లలో ఒకటి మహాత్మగాంధీ అయితే మరో కన్ను డా.బిఆర్ అంబేద్కర్ అన్నారు. అనంతరం అక్కడ ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో మాట్లాడారు.విద్య ఒక్కటే అన్ని సమస్యలకు పరిష్కారం చూపుతుందని, ఈ విద్య ద్వారానే సమాజంలో సముచిత స్థానం, గౌరవం ఇస్తుందని సంపూర్ణంగా నమ్మారన్నారు. ప్రపంచ దేశాలలోని పేరెన్నిక గల యూనివర్సిటీల్లో చదివి వచ్చిన అంబేద్కర్ ఆలోచన విధానమే ఇవాళ భారతదేశం ఆలోచన అన్నారు. అంబేద్కర్ ఆలోచన విధానమే ప్రజాపాలన విధానం అని, తెలంగాణ రాష్ట్రం రావడానికి ప్రధాన కారణం అంబేద్కర్ రాజ్యాంగంలో పెట్టిన ఆర్టికల్ 3 అని చెప్పారు. తెలంగాణ ఉద్యమంలో బడుగు బలహీన వర్గాల పిల్లలే ముందుండి ప్రత్యేక పాత్ర పోషించారు. అంబేద్కర్‌తో పాటు ఇవాళ గద్దర్‌ను గుర్తు చేసుకోవాలన్నారు. గద్దర్ తన కాలికి గజ్జె కట్టి గొంగడి భుజాన వేసి తెలంగాణ పల్లెల్లో ఉద్యమాన్ని ఉవ్వెత్తున ఎగిసేలా చేశారు. ఈ చరిత్రను సమాజం మరిచిపోతుందని ఎవరైనా అనుకుంటే అది వారి భ్రమే అవుతుందన్నారు. అందెశ్రీ రచించిన జయ జయహే తెలంగాణ గీతం ఈ నినాదం రణనినాదమై తెలంగాణ పల్లెల్లో మార్మోగి రాష్ట్రాన్ని సాధించుకునేలా చేసిందని ఈ గీతమే ఇప్పుడు రాష్ట్ర గీతంగా అవతరించిందన్నారు.తెలంగాణ వచ్చిన మొదటి పదేళ్లలో ఉద్యమంలో ముందున్న వారి పరిస్థితి ఎలా ఉంది? గద్దర్, అందెశ్రీ లాంటి వారి పరిస్థితి ఎలా ఉందని ఆలోచించాలన్నారు. గత పాలకులు ఎన్నికల్లో ఏదేదో హామీలు ఇచ్చారు. కానీ మంత్రివర్గంలో దళితులు, గిరిజనులకు వారిచ్చిన ఇచ్చిన స్థానం ఏంటో ఒక్కసారి ఆలోచన చేయాలన్నారు. ఆనాడు మంత్రి వర్గంలో ఏ జాతికి ఎంత స్థానం ఉంది? ఈనాడు మంత్రి వర్గంలో ఎంత స్థానం ఉందో మీరే లెక్క చెప్పాలన్నారు. ఒక స్పీకర్?తో పాటు నలుగురు మంత్రులు, విప్?లలో దళితులు, గిరిజనులకు ఇంతటి ప్రాతినిథ్యం ఉమ్మడి రాష్ట్రంలోనైనా దక్కలేదన్నారు. భట్టి విక్రమార్క సీఎల్పీ లీడర్?గా ఉంటే ఓర్వలేక అవమానకర రీతిలో అతడిని తొలగించిన చరిత్ర మన కళ్లముందే ఉందన్నారు. దళిత బిడ్డ బడ్జెట్ ప్రవేశపెడితే అవమానకరంగా మాట్లాడుతున్నారు. ఒక దళిత బిడ్డ ఆర్థిక మంత్రిగా, వైద్యఆరోగ్యశాఖ మంత్రిగా, విద్యుత్ శాఖ మంత్రిగా ఉండకూడదా? ఒక దళిత బిడ్డను అధ్యక్ష అని పిలవాల్సి వస్తుందని కొంత మంది అసెంబ్లీకే రావడం లేదంటే దళితుల పట్ల గౌరవం ఏపాటిదో ఓ సారి ఆలోచన చేయాలన్నారు. అందువల్ల వారి చేత మోసం, అవమానానికి గురైందో అదే జాతి బిడ్డను అధ్యక్ష నాకు మైక్ ఇవ్వమని అడిగే పరిస్థితి ప్రజా ప్రభుత్వం కల్పించిందన్నారు. 110 ఏళ్ల చరిత్ర కలిగిన ఉస్మానియా యూనివర్సిటీ, అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ వైస్ చాన్స్ లర్ గా దళితులకు అవకాశం ఇచ్చామన్నారు.దళితులు, గిరిజనులు, బడుగు బలహీన వర్గాల ప్రజలే ఈ దేశం భారతం భవిష్యత్?, సంపద అని ప్రజా ప్రభుత్వం గుర్తించింది. అందుకే అన్ని రకాలుగా ప్రోత్సహించడానికే ప్రభుత్వ పరంగా అన్ని రకాలుగా ప్రయత్నాలు చేస్తున్నామన్నారు. ఈ ప్రయత్నాల వల్లే గత పదేళ్ల పాలన, ఈ రెండేళ్ల మా పాలన చూసి ఉప ఎన్నికలు, పంచాయతీ, మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలుమాకు పట్టం కడుతుంటే చూసి ఓర్వలేక కుట్రలు, తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. మేము ఇందిరమ్మ ఇండ్లలో మెజారిటీ వాటా దళితులు, గిరిజనులకు ఉందనేది నిజం కాదా? మేము వచ్చాక 67 వేలకు పైగా ఇచ్చిన ప్రభుత్వ ఉద్యోగాల్లో 87 శాతం ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీ బిడ్డలకే ఉద్యోగాలు దక్కాయన్నారు. గతంలో జరిగిన అప్పులు, తప్పులను సరిదిద్దుకుంటూ మేము ముందుకు వెళ్తుంటే కొంత మంది వెనకాల నుంచి కుట్రలు చేస్తూ గోతులు తవ్వుతున్నారు. అలాంటి వారిని అదే గోతిలో పాతిపెట్టే బాధ్యత మీరు తీసుకోండి. ముందు వైపు నేను చూసుకుంటా. వెనకాల గోతులు తవ్వే వారిని, నక్కజిత్తులోలను, నల్లికుట్లోలను మీరే ఏదో ఒకటి చేయాలన్నారు. లేదంటే మంచి లక్ష్యంతో పని చేస్తుంటే నష్టం జరుగుతుందన్నారు. గత పాలకులు అంబేద్కర్ కు జయంతి, వర్ధంతికి ఎన్నిసార్లు నివాళి అర్పించారో అర్థం చేసుకోవాలన్నారు.నియోజకవర్గాల పునర్విభజన విషయంలో బీజేపీ కుట్రలు చేస్తోందని సీఎం ధ్వజమెత్తారు. దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం చేసే కుట్ర చేస్తున్నారని 50 శాతం ప్రాతిపదికన పెంచుతామని దక్షిణాది రాష్ట్రాల సీట్ల కోటా తగ్గించాలని చూస్తున్నారన్నారు. దక్షిణాది రాష్ట్రాలలో మహిళలు, ఎస్సీ, ఎస్టీలకు అన్యాయం జరుగుతుందని ఈ చిన్న లెక్క కేంద్ర మంత్రులుగా ఉన్నవాళ్ళకి తెలియడం లేదా? అని ప్రశ్నించారు. రాజ్యాధికారం అంతిమ లక్ష్యం అని అంబేద్కర్ చెప్పారని దక్షిణాది రాష్ట్రాల్లో ప్రో రేటా ప్రకారం సీట్ల పెంపు కోసం మనం పోరాటం చేయాల్సిన అవసరం ఉందన్నారు. మంచి పనికి మా ప్రభుత్వం ముందుంటుందని ఈ ప్రభుత్వం మీది.. ఈ ప్రభుత్వాన్ని కాపాడుకునే బాధ్యత మీదన్నారు.లోయర్ ట్యాంక్‌బండ్‌లో నిర్వహించిన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకల్లో సీఎం రేవంత్ రెడ్డి(జవీ =వఝుత్ష్ర =వ.ఎ.ఎం) పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం సీఎం మాట్లాడుతూ.. దేశానికి గాంధీ, అంబేద్కర్ రెండు కళ్లన్నారు. స్వాతంత్ర్య పోరాటంలో మహాత్మా గాంధీ పాత్ర ఎంత ఉందో.. దేశాభివృద్ధిలో అంబేద్కర్ పాత్ర అంతే ఉందన్నారు. తెలంగాణ ఉద్యమంలో గద్దర్ పాత్రను ఎవరూ మర్చిపోలేరని సీఎం తెలిపారు. గత ప్రభుత్వ కేబినెట్‌లో దళితులకు ప్రాధాన్యం ఇవ్వలేదని విమర్శించారు. కాంగ్రెస్ కేబినెట్‌లో దళితులకు ప్రాధాన్యం ఇచ్చామన్నారు. దళిత బిడ్డ బడ్జెట్ ప్రవేశపెడితే చూడలేకపోతున్నారంటూ విమర్శించారు.గతంలో భట్టి విక్రమార్కకు సీఎల్పీ నేత హోదాను తొలగించేలా కుట్రలు జరిగాయని సీఎం రేవంత్ ఆరోపించారు. ఎస్సీ నాయకుడు స్పీకర్‌గా, ఆర్థిక మంత్రిగా ఉండకూడదా అని ప్రశ్నించారు. గత పదేళ్లలో ఎనాడైనా డైట్ ఛార్జీలు పెంచారా అని నిలదీశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్‌కు పట్టం కడితే ఓర్వలేకపోతున్నారంటూ వ్యాఖ్యానించారు. తెలంగాణ పబ్లిక్ స్కూల్ విధానంతో పిల్లల భవిష్యత్తు మారుతుందని తెలిపారు. ఇంటిగ్రేటెడ్, పబ్లిక్ స్కూల్స్ ఏర్పాటుకు కృషి చేస్తున్నామని చెప్పారు. అధికారంలోకి వచ్చాక 67వేల ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించామన్నారు. 67వేల ఉద్యోగాల్లో 87శాతం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకే వచ్చాయని వెల్లడించారు.పదేళ్ల విధ్వంసం.. వందేళ్ల నష్టానికి దారి తీసిందని సీఎం వ్యాఖ్యానించారు. ఆనాడు చేసిన అప్పులు చెల్లిస్తూ.. తప్పులు సరిదిద్దుతూ పాలన కొనసాగిస్తున్నామని వివరించారు.

# అంబేద్కర్ ను కాంగ్రెస్ రాజకీయాలకు వాడుకుంది

ఎస్సీ, ఎస్టీలను మోసం చేసిన తీరుపైన ఆగ్రహం వ్యక్తంచేశారు.ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ పేరుతో కాంగ్రెస్ పార్టీ దళిత, గిరిజనులను మోసం చేసిందని కేటీఆర్ ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ మోసాన్ని ప్రతి దళిత, గిరిజన సోదరసోదరీమణులకు తెలియజేయాలని, అందరం కలిసి కాంగ్రెస్ సర్కారు మోసాన్ని ఎండగడుదామని ఆయన పిలుపునిచ్చారు. ఎస్సీలకు 16 శాతంగా ఉన్న రిజర్వేషన్‌ను 18 శాతానికి పెంచుతామని, ఎస్టీలకు 10 శాతంగా ఉన్న రిజర్వేషన్‌లను 12 శాతానికి పెంచుతామని ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ హామీలు ఇచ్చిందని, అధికారంలోకి వచ్చి రెండున్నరేళ్లయినా ప్రభుత్వం ఆ హామీని అమలు చేయలేదని విమర్శించారు. ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా అన్ని వర్గాలకు రూ.5 లక్షలు ఇస్తే.. ఎస్సీ, ఎస్టీలకు మాత్రం రూ.6 లక్షలు ఇస్తామని హామీ ఇచ్చారని, కానీ ఇంతవరకు ఆ హామీని అమలు చేయలేదని మండిపడ్డారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ దళితబంధు, రైతుబంధు లాంటి విప్లవాత్మకమైన పథకాలను తీసుకొచ్చారని కేటీఆర్ గుర్తుచేశారు. అలాంటి పథకాలను తీసుకురావడం అందరికీ సాధ్యం కాదని, కేసీఆర్ లాంటి ఖలేజా ఉన్న నాయకులకే సాధ్యమని అన్నారు.వచ్చే అసెంబ్లీ ఎన్నికలే లక్ష్యంగా బీఆర్ఎస్ పార్టీ తన భవిష్యత్ కార్యాచరణను ప్రకటించింది. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో జరిగిన అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొన్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, కాంగ్రెస్ ప్రభుత్వంపై రాబోయే పోరాటాల గురించి కీలక వ్యాఖ్యలు చేశారు.ఏప్రిల్ 20న జగిత్యాలలో నిర్వహించే బహిరంగ సభకు పార్టీ అధినేత కేసీఆర్ హాజరుకానున్నారని కేటీఆర్ తెలిపారు. అనంతరం ఏప్రిల్ 27న పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించ బోతున్నట్టు వెల్లడించారు. మే, జూన్ నెలల నుంచి కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రత్యక్ష పోరాటాలు ప్రారంభించనున్నట్లు తెలిపారు. ప్రధానంగా ఎస్సీ, ఎస్టీ వర్గాల సమస్యలపై తొలుత దృష్టి సారించబోతున్నట్లు స్పష్టం చేశారు.కాంగ్రెస్ నాయకులు ఎన్నికల సమయంలో ఇచ్చిన డిక్లరేషన్లను అమలు చేయకుండా ప్రజలను మోసం చేశారని ఆయన విమర్శించారు. ఏయే ప్రాంతాల్లో ఏయే హామీలు ఇచ్చారో, తిరిగి అదే ప్రాంతాల్లో సభలు పెట్టి ప్రజలకు వాస్తవాలను వివరిస్తామని తెలిపారు. అంబేద్కర్ ఆశయాలను కాంగ్రెస్ పార్టీ కేవలం రాజకీయాల కోసమే వాడుకుందని మండిపడ్డారు. అంబేద్కర్ పార్లమెంటుకు వెళ్లకుండా అడ్డుకోవడమే కాకుండా, ఆయనకు భారతరత్న ఇవ్వడంలోనూ, పార్లమెంటులో ఫొటో పెట్టడంలోనూ కాంగ్రెస్ నిర్లక్ష్యం వహించిందని ఆరోపించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం కట్టిన 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని సందర్శించకుండా గేట్లు వేస్తే, తాము హెచ్చరించిన తర్వాతే గేట్లు తెరుచుకున్నాయని గుర్తుచేశారు. ప్రస్తుత కాంగ్రెస్ పాలనలో ఎస్సీ, ఎస్టీలు మోసపోయారని, వెయ్యికి పైగా గురుకులాల్లో సరైన సౌకర్యాలు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో ఈ అరాచక పాలనపై బీఆర్ఎస్ గట్టిగా నిలదీస్తుందని అన్నారు. బీఆర్ఎస్ కార్యాలయంలో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాట్లాడుతూ.. పోరాడితే పోయేదేమీ లేదన్న శ్రీశ్రీ చెప్పిన మాట నిజం అయిందని.. ప్రపంచంలోనే అతిపెద్ద అంబేద్కర్ విగ్రహాన్ని కేసీఆర్ ఏర్పాటు చేశారని తెలిపారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం 125 అడుగుల అంబేద్కర్ విగ్రహానికి సంకెళ్లు వేసి బందీ చేసిందని ఆరోపించారు. ఈసారి బందీ చేస్తే సంకెళ్లు బద్దలు కొడతామని పిలుపు ఇచ్చిన వెంటనే విగ్రహాన్ని ఓపెన్ చేశారని వ్యాఖ్యానించారు.అంబేద్కర్ తత్వం 'బోధించు, సమీకరించు, పోరాడు'తోనే కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారని కేటీఆర్ పేర్కొన్నారు. గురుకులాలను రేవంత్ రెడ్డి ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు. గురుకులాల్లో మరణ మృదంగం మోగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ అంబేద్కర్‌ను రాజకీయ అవసరాలకు మాత్రమే వాడుకుంటోంది తప్ప.. ఎన్నడూ నిజమైన గౌరవం ఇవ్వలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నంత కాలం అంబేద్కర్‌కు భారతరత్న ఇవ్వలేదన్నారు. అంబేద్కర్ అభయ హస్తం పథకాన్ని అమలు చేయకుండా ఆయనను అగౌరవపరుస్తున్నారని ఆరోపించారు. దళిత బంధు లాంటి పథకాలను తీసుకొచ్చిన కలేజా ఉన్న నాయకుడు కేసీఆర్ అని కేటీఆర్ కొనియాడారు.ఎస్సీ, ఎస్టీ, బీసీలకు ప్రభుత్వ కాంట్రాక్టుల్లో అవకాశాలు ఇస్తామని కాంగ్రెస్ మోసం చేసిందని మాజీ మంత్రి విమర్శించారు.

# ఢిల్లీ-డెహ్రాడూన్ ఎక్స్‌ప్రెస్‌వేను ప్రారంభించిన ప్రధాని మోదీ

కొనియాడారు. న్యాయబద్ధమైన, ప్రగతిశీల సమాజాన్ని నిర్మించేందుకు బాబాసాహెబ్ జీవితం, కృషి తరతరాలకు స్ఫూర్తినిస్తున్నాయని ప్రశంసించారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ప్రధాని నరేంద్ర మోదీ స్పందించారు. 'డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయనకు ఘన నివాళులు. దేశ నిర్మాణ దిశగా ఆయన చేసిన కృషి ఎంతో స్ఫూర్తిదాయకం. ఒక న్యాయబద్ధమైన, ప్రగతిశీల సమాజాన్ని నిర్మించేందుకు ఆయన జీవితం, కృషి తరతరాలకు స్ఫూర్తినిస్తూనే ఉన్నాయి' అని ట్వీట్ చేశారు.మరోవైపు అంబేద్కర్ జయంతి సందర్భంగా దేశవ్యాప్తంగా పలువురు ప్రముఖులు నివాళులు అర్పిస్తున్నారు. ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్, తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సహా వివిధ రాష్ట్రాల ప్రముఖ నేతలు నివాళులు అర్పించారు. దేశం కోసం ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. అలాగే అంబేద్కర్ వాదులు వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తూ ఆయణ్ని గుర్తు చేసుకుంటున్నారు.ఢిల్లీ-డెహ్రాడూన్ మధ్య ఎక్స్‌ప్రెస్‌వే ను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రారంభిస్తారు. సుమారు 11,868 కోట్లతో చేపట్టిన ఆ ప్రాజెక్టులో భాగంగా 212 కిలోమీటర్ల మేర ఎక్స్‌ప్రెస్ వే నిర్మించారు. ఢిల్లీ-డెహ్రాడూన్ ఎకనామిక్ కారిడార్‌గా కూడా పిలుస్తున్న ఈ మార్గం చార్‌ధామ్ యాత్రికులకు కీలకమార్గం కానున్నది. ఢిల్లీ-డెహ్రాడూన్ ఆర్థిక కారిడార్ ఢిల్లీ, డెహ్రాడూన్ మధ్య ప్రయాణ సమయాన్ని 6 గంటలకు పైగా నుండి సుమారు 2.5 గంటలకు తగ్గిస్తుంది. మానవ-జంతు సంఘర్షణను గణనీయంగా తగ్గించే లక్ష్యంతో దీనిని అనేక అత్యాధునిక ఫీచర్లతో రూపొందించారు. ఈ ప్రాజెక్టులో 12 కిలోమీటర్ల పొడవైన వన్యప్రాణుల ఎలివేటెడ్ కారిడార్ కూడా ఉంది. ఇది ఆసియాలోనే అత్యంత పొడవైన వాటిలో ఒకటి. దీని ప్రారంభోత్సవానికి ముందు ప్రధానమంత్రి డెహ్రాడూన్ సమీపంలోని మా దాత్ కాళీ ఆలయాన్ని సందర్శించి, అక్కడ ప్రార్థనలు చేశారు.వేగవంతమైన ప్రయాణం, మెరుగైన కనెక్టివిటీ ఫీచర్లతో కొత్తగా ప్రారంభించిన ఈ కారిడార్ ఢిల్లీ, ఉత్తర ప్రదేశ్ ,ఉత్తరాఖండ్ గుండా వెళుతుంది. ఆరు లేన్ల ఎక్స్‌ప్రెస్‌వేగా నిర్మించిన ఈ కారిడార్ సులభమైన, హై-స్పీడ్ ప్రయాణాన్ని అందిస్తుంది. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ ఆశయాల కొనసాగింపుపై ఆయన చేసిన ట్వీట్ రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది."అంబేద్కర్‌ని గుర్తు చేసుకోవడం అంటే ఆయన వారసత్వాన్ని అనుసరించడం కాదు.. ఆ ఆశయాలను ఆచరణలో పెట్టడం. ఆయన పేరును ఎన్ని సార్లు పలుకుతామన్నది కాదు.. ఆయన విజన్‌ను ఎంత స్థిరంగా ముందుకు తీసుకెళ్తామన్నదే ముఖ్యం. అదే ఆయనకు ఇచ్చే నిజమైన గౌరవం" అని పేర్కొన్నారు.

# ప్రజా పాలన అంటే ఆర్టిజన్లపై ఎస్మా ప్రయోగించడమా?

వారి పక్షాన బీఆర్ఎస్ ప్రత్యక్ష పోరాటానికి దిగుతుందని, ఆ తర్వాత జరిగే పరిణామాలకు ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. తమ సమస్యల పరిష్కారం కోసం సిద్దిపేటలోని విద్యుత్ డీఈ కార్యాలయంలో ఆర్టిజన్లు ఆరు రోజులుగా చేపట్టిన నిరవధిక సమ్మె పట్ల హరీశ్‌రావు సోమవారం సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తమను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని రాష్ట్రంలో 27 వేల మంది ఆర్టిజన్లు సమ్మె చేస్తుంటే ప్రభుత్వానికి చీమ కుట్టినట్టు కూడా లేదని విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చితేనే అది ప్రజాపాలన అవుతుందన్నారు. కాంగట?స్రది ప్రజాపాలన కాదని తుగ్లక్, రాక్షస పాలన అని మండిపడ్డారు.రేవంత్‌రెడ్డి సర్కారు దళితులకు అన్యాయం చేస్తోందని బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. ఎస్సీ కార్పోరేషన్‌కు నిధులు కేటాయించి, వాటిని వినియోగించడం లేదని విమర్శించారు. ఆ నిధులు కాగితాలకే పరిమితమయ్యాయని మండిపడ్డారు. బీఆర్ఎస్ హయాంలో పేద పిల్లల విదేశీ విద్య కోసం అంబేద్కర్ ఓవర్సీస్ పథకాన్ని పెట్టిందని, ఒక్కో విద్యార్థికి రూ.20 లక్షల చొప్పున ఇచ్చి విదేశాలకు పంపిందని గుర్తుచేశారు. రేవంత్ సర్కారు ఆ పథకాన్ని కూడా నిలిపేసిందని ఆరోపించారు.భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఇవాళ సిద్దిపేట జిల్లా తడకపల్లి గ్రామంలో అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించి, నివాళులు అర్పించిన అనంతరం హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. తడకపల్లి గ్రామస్తుల దశాబ్దాల కల నెరవేరిందని ఆయన అన్నారు. గ్రామంలో అన్ని విధాలుగా అభివృద్ధి జరిగినా.. అంబేద్కర్ విగ్రహం లేదు అనే ఒక లోటు ఉండేదని, ఇవాళ ఆ మహనీయుడు విగ్రహావిష్కరణతో ఆ లోటు తీరిపోయిందని చెప్పారు. అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుకు కృషి చేసిన తడకపల్లి ఉపసర్పంచ్ బైండ్ల సాయిని, ఆయన కుమారుడు నరేందర్‌ను తాను అభినందిస్తున్నానని అన్నారు.అదేవిధంగా భారతదేశం ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా ఫరిడవిల్లుతున్నదంటే అందుకు కారణం అందుకు అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగ స్ఫూర్తే కారణమని హరీష్‌రావు చెప్పారు. కొందరు అంబేద్కర్ అంటే దళితులకు సంబధించిన వారు అనే భావనలో ఉంటారని, కానీ ఆయన అందరివాడని అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాల్లోని అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన కృషి చేశారని చెప్పారు. 'బోధించు.. సమీకరించు.. పోరాడు' అన్న అంబేద్కర్ విధానాన్ని ప్రతి ఒక్కరూ అనుసరించాలని హరీష్‌రావు సూచించారు. అంబేద్కర్ ఆలోచనలను ప్రజలకు బోధిస్తూ.. జనాన్ని సమీకరించాలని, ఆపై హక్కుల కోసం పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. రేవంత్ ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీలకు రిజర్వేషన్‌లు పెంచుతామని హామీ ఇచ్చి మాట తప్పిందని మండిపడ్డారు.

# డీలిమిటేషన్' ముప్పు ముంగిట ఉంది.. తమిళనాడుకు ద్రోహం చేస్తే ఊరుకోం

ఒక ప్రత్యేక వీడియోను విడుదల చేశారు. ఎన్నికల ప్రచారంలో ఎంత బిజీగా ఉన్నప్పటికీ, రాష్ట్ర ప్రయోజనాల కోసం ఈ హెచ్చరిక జారీ చేయడం తన బాధ్యత అని ఆయన స్పష్టం చేశారు. ఏప్రిల్ 16న (ఎల్లుండి) పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలను కేంద్రం బలవంతంగా నిర్వహిస్తోందని, ముఖ్యంగా తమిళనాడు, పశ్చిమ బెంగాల్ ఎన్నికల మధ్యలో ఇలా చేయడం వెనుక కుట్ర దాగి ఉందని ఆరోపించారు.నియోజకవర్గాల పునర్విభజన వల్ల దక్షిణాది రాష్ట్రాలు నష్టపోకుండా చూస్తామని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పార్లమెంట్‌లో స్పష్టమైన హామీ ఇవ్వాలని తాము డిమాండ్ చేసినా, ఇప్పటివరకు ఎటువంటి స్పందన లేదని స్టాలిన్ మండిపడ్డారు. ఈ సమస్యపై చర్చించడానికి వివిధ పార్టీల ఎంపీలు ప్రధానిని కలిసేందుకు సమయం కోరినప్పటికీ నిరాకరించారని ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం ఏ రాష్ట్ర ప్రభుత్వాన్ని, రాజకీయ పార్టీని సంప్రదించకుండా, ఏకపక్షంగా రాజ్యాంగ సవరణలు చేసేందుకు కేంద్రం ప్రయత్నిస్తోందని ఈ సందర్భంగా సీఎం ధ్వజమెత్తారు. నియోజకవర్గాల పునర్విభజనపై దేశవ్యాప్తంగా అవగాహన కల్పిస్తున్నామని, ఇప్పటికే ప్రభావితమయ్యే రాష్ట్రాల ముఖ్య మంత్రులు, ప్రధాన పార్టీలతో చెన్నైలో 'జాయింట్ యాక్షన్ కమిటీ' సమావేశాన్ని నిర్వహించినట్లు స్టాలిన్ గుర్తు చేశారు. జనాభా నియంత్రణను సమర్థవంతంగా అమలు చేసినందుకు దక్షిణాది రాష్ట్రాలకు శిక్ష విధిస్తున్నారా? అని ఆయన ప్రశ్నించారు. తమిళ నాడు ప్రయోజనాలను దెబ్బతీసేలా కేంద్రం అడుగులు వేస్తే చూస్తూ ఊరుకోబోమని, పార్లమెంట్‌లోనూ, ప్రజాక్షేత్రంలోనూ తమ పోరాటం కొనసాగుతుందని ఈ సందర్భంగా సీఎం స్టాలిన్ కేంద్రాన్ని హెచ్చరించారు.తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ నియోజకవర్గాల పునర్విభజన (డీలిమిటేషన్) అంశంపై కేంద్ర ప్రభుత్వానికి కఠిన హెచ్చరికలు జారీ చేశారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్' వేదికగా ఒక వీడియోను విడుదల చేస్తూ, దక్షిణాది రాష్ట్రాల ప్రయోజనాల కోసం రాజీలేని పోరాటం చేస్తామని ప్రకటించారు .డీలిమిటేషన్‌పై ఏకపక్ష నిర్ణయాలు తీసుకుంటే తమిళనాడు చూస్తూ ఊరుకోదని, ఇది బెదిరింపు కాదని, కేంద్రానికి తన 'ఫైనల్ వార్నింగ్' అని స్టాలిన్ హెచ్చరించారు. అవసరమైతే రాష్ట్రంలోని ప్రతి కుటుంబం వీధుల్లోకి వచ్చి పోరాడుతుందని, ఈ పోరాటంలో ప్రజలే గెలుస్తారని ధీమా వ్యక్తం చేశారు.కేంద్రం చేపట్టబోయే నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియ అశాస్త్రీయంగా ఉందని, దీనిని తాము మొదటి నుంచి వ్యతిరేకిస్తున్నామని స్టాలిన్ స్పష్టం చేశారు. ఈ అంశంపై ఇప్పటికే చెన్నైలో ప్రభావిత రాష్ట్రాల ముఖ్య మంత్రులు, రాజకీయ పార్టీలతో సంయుక్త కార్యాచరణ కమిటీ సమావేశాన్ని నిర్వహించినట్లు తెలిపారు.పునర్విభజన వల్ల దక్షిణాది రాష్ట్రాలకు నష్టం జరగదని ప్రధాని మోదీ పార్లమెంటులో హామీ ఇవ్వాలని తాము డిమాండ్ చేసినా, ఇప్పటివరకు ఎలాంటి స్పందన లేదని మండిపడ్డారు. ఈ విషయంపై చర్చించేందుకు అపాయింట మెంట్ కోరినా కేంద్రం పట్టించుకోలేదని ఆరోపించారు.మంత్రి మాట్లాడుతూ, దేశంలో మహిళలు సగానికి పైగా ఉన్నప్పటికీ చట్ట సభల్లో వారి ప్రాతినిధ్యం కేవలం 13 శాతమేనని పేర్కొన్నారు. స్థానిక సంస్థల్లో 33 శాతం రిజర్వేషన్ ఇవ్వడంతో మహిళలు తమ ప్రతిభను నిరూపించుకున్నారని అన్నారు. మహిళా సాధికారత మాటల్లో కాకుండా కార్యరూపంలో చూపించాలని ఎన్‌డీఏ కూటమి సంకల్పంతో ఉందని తెలిపారు. మహిళా రిజర్వేషన్ బిల్లు విజయవంతం కావాలని, వచ్చే ఎన్నికల నుంచే అమలు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని మంత్రి సత్యకుమార్ వెల్లడించారు.

## అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి.

సమ సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలి.

సి డబ్ల్యూ సి మెంబర్ చల్లా వంశీ చందర్ రెడ్డి.



**మహేశ్వరం, ఏప్రిల్ 14, పోరు తెలంగాణ న్యూస్ ప్రతినిధి:** అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యుడు చల్లా వంశీ చందర్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం చిన్న తుప్పర గ్రామంలో అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా నిర్వహించిన సహా పంక్తి భోజనం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా వంశీచంద్ రెడ్డి మాట్లాడుతూ.. భారత రాజ్యాంగాన్ని కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తుందని తెలిపారు. అంబేద్కర్ సూచించిన విధంగా సమసమాజ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని ఆయన సూచించారు. ప్రపంచవ్యాప్తంగా అంబేద్కర్ విగ్రహాలను ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన గుర్తు చేశారు. ప్రజలను సమానంగా చూసే ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని తెలిపారు. అంబేద్కర్ ను కొంతమంది కొన్ని వర్గాలకే పరిమితం చేస్తున్నారని అయినా ఆవేదన వ్యక్తపరిచారు. అంబేద్కర్ అందరివాడు అని అన్నారు. ఆయన ఆశయ సాధన కోసం కృషి చేసినప్పుడే ఆయనకు ఘనమైన నివాళులు అర్పించిన వారమవుతామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో టి యు ఎఫ్ ఐ డి సి చైర్మన్, రంగారెడ్డి జిల్లా డిసిసి అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి, షాద్ నగర్ ఎమ్మెల్యే శంకరయ్య, పీసీసీ సభ్యుడు ఏనుగు జంగారెడ్డి, మాజీ జడ్పీ చైర్పర్సన్ తీగల అనిత రెడ్డి, బడంగ్పేట్ మాజీ మేయర్ పారిజాత నర్సింహారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణా నాయక్, వైస్ చైర్మన్ యాదయ్య, మండల అధ్యక్షుడు ఆవుల యాదయ్య, చిన్నతూప్ర సర్పంచ్ గొల్లూరు రాజు శివగంగ దేవాలయం చైర్మన్ అల్లె కుమార్, సోషల్ మీడియా అధ్యక్షుడు నవీన్ కుమార్, శీను నాయక్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగ రూపకర్త బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి.



**పోరు తెలంగాణ న్యూస్ ప్రతినిధి యువకిశోర్ పటాన్చెరు నియోజకవర్గం ఏప్రిల్ 14:** బీఎస్పీడాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా స్థానిక శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తో కలిసి ఘనంగా నివాళులు అర్పించిన బీఆర్ఎస్ నాయకులు మాద్రి పృథ్వీరాజ్. భారత రాజ్యాంగ రూపకర్త, సామాజిక సమానత్వం మరియు న్యాయ స్థాపనకు అంకితభావంతో కృషి చేసిన మహనీయుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ సేవలు దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచాయని మాద్రి పృథ్వీరాజ్ తెలిపారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా పటాన్చెరు పట్టణంలోని అంబేద్కర్ కాంస్య విగ్రహానికి మాద్రి పృథ్వీరాజ్ పూలమాల సమర్పించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పృథ్వీరాజ్ మాట్లాడుతూ, సమాజంలోని అణగారిన వర్గాలకు హక్కులు కల్పించి సమాన న్యాయం సాధించడంలో డాక్టర్ అంబేద్కర్ కీలక పాత్ర పోషించారని కొనియాడారు. ఆయన ఆలోచనలు సమాజ అభ్యున్నతికి మార్గదర్శకంగా నిలుస్తాయని పేర్కొన్నారు.అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టి సమాజంలో సమానత్వాన్ని నెలకొల్పేందుకు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సపనదేవ్ , గూడెం మధు , రుద్రారం శంకర్ , బీఎస్పీ శంకర్, కోమరగూడెం వెంకటేష్ , కృష్ణ , విజయ్ కుమార్ , ఆఫజల్ , బి ఎస్ పి శంకర్ , శ్రీరాములు , బైండ్ల కుమార్ , గోపాల్ , బొడు విజయ్ , రాజు , స్థానిక నాయకులు, పట్టణ ప్రముఖులు, అంబేద్కర్ యువజన సేవ సమితి సభ్యులు, మహిళలు మరియు ఎంసీఆర్ యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బాబా సాహెబ్ డా.బి.ఆర్.అంబేద్కర్ 135 వ జయంతి





**పోరు తెలంగాణ న్యూస్ ప్రతినిధి యువకిశోర్ పటాన్చెరువు నియోజకవర్గం ఏప్రిల్ 14:** పటాన్చెరు నియోజకవర్గంలోని రామచంద్రాపురం డివిజన్ నేషనల్ హైవే డైమండ్ పాయింట్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి స్థానిక నాయకులతో కలిసి పూలమాల వేసి,నివాళులు అర్పించి అనంతరం మాట్లాడుతూ సమసమాజ స్వాప్నికుడు,దళిత బహుజన వర్గాల ఆశాజ్యోతి,భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డా.బి.ఆర్.అంబేద్కర్ జయంతి సందర్భంగా వారికివే మా ఘన నివాళులు అని తెలిపి,ఆయన భారత దేశనికి చేసిన సేవలను గుర్తు చేసుకున్నా రామచంద్రాపురం డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ .వారితో స్థానిక కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పండుగ వాతావరణంలో అంబేద్కర్ జయంతి వేడుకలు





**పోరు తెలంగాణ నెక్కొండ ఏప్రిల్ 14:** ఈరోజు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని నెక్కొండ మండలంలోని అన్ని గ్రామాలలో వివిధ పార్టీల నాయకులు కుల సంఘాల నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు జరుపుకున్నారు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు టిఆర్ఎస్ పార్టీ నాయకులు అంబేద్కర్ యువజన సంఘం సిఐటియు నాయకులు పెద్ద ఎత్తున అంబేద్కర్ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించినారు

## ఓదెలలో అంబేద్కర్ జయంతి వేడుకలు

సర్పంచ్ కనికి రెడ్డి సతీష్ ఆధ్వర్యంలో





**పోరు తెలంగాణ ఓదెల ప్రతినిధి రవీంద్ర చారి:** పెద్దపల్లి జిల్లా ఓదెల మండల కేంద్రంలో ఘనంగా డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలు ఘనంగా స్థానిక సర్పంచ్ కనికిరెడ్డి సతీష్ ఆధ్వర్యంలో నిర్వహించారు విగ్రహానికి గజమాల వేసినారు. వార్డ్ సభ్యులు ప్రజలు పూల మాలలు వేసి స్వీట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ అంటరానితనం అసమానతలు నిర్మూలన సామాజిక న్యాయం కోసం పోరాడిన మహానాయకుడు అని భారత రాజ్యాంగ నిర్మాత అని రిజర్వేషన్ ఫలాలు ఈ రోజు అందరికీ అందుతున్నాయంటే ఆ మహనీయుని గొప్పతనమే అని అతని ఆశయాలను అందరు ఆచరించాలి అని అన్నారు.ఈ కార్యక్రమంలో కార్యదర్శి వెంకట లక్ష్మణ్ వార్డ్ సభ్యులు దూలం సదానందం, రా పెల్లి రాజయ్య, అప్పని తిరుపతి , ముద్దసాని కిరణ్ , రాచర్ల అశోక్. గోలి చంద్రమౌళి, సూత్రాల శ్రావణ్, గొపతీ ప్రవీణ్, బుద్దె రవి,చింతం స్వామి, ,సిరిగిరి రాజారాం, అంబేద్కర్ యువజన నాయకులు తాళ్ళపల్లి సునీల్, రాచర్ల రమేష్,సంతోష్,కుమార్, రంగయ్య,రాజంద్రప్రసాద్,ఓదెలు గ్రామ ప్రజలు,నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించిన పంచాయతీ పాలకవర్గం

భారత రాజ్యాంగం పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలి

సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్.



**పోరు తెలంగాణ నెక్కొండ ఏప్రిల్ 14:** ఈరోజు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి జయంతిని పురస్కరించుకుని నెక్కొండ గ్రామపంచాయతీ కార్యాలయంలో అంబేద్కర్ గారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా పుట్టినరోజు వేడుకలను నిర్వహించిన నెక్కొండ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్, నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ పెండ్యాల హరిప్రసాద్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గారు మన దేశ భవిష్యత్తు ను దృష్టిలో ఉంచుకొని, దేశంలో నివసించే అన్ని వర్గాల ప్రజలకు మేలు కలిగే విధంగా భారతదేశ రాజ్యాంగాన్ని రచించడం జరిగిందన్నారు. పలు దేశాల రాజ్యాంగాలను పరిశీలించి, ఎంతోమంది మేధావుల సూచనలను తీసుకొని, భారతదేశ పరిస్థితిలకు అనుగుణంగా, దేశంలో నివసించే అన్ని వర్గాల ప్రజలకు మేలు కలిగే విధంగా, దేశ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని, అందరికీ ఆమోదయోగ్యమైన రాజ్యాంగాన్ని రచించడం జరిగిందని అన్నారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగానికి కాలానుగుణంగా కొన్ని సవరణలు జరిగినప్పటికీ... నేటికీ, ఎప్పటికీ భారతదేశానికి రాజ్యాంగం ఒక దిక్సూచిగా పనిచేస్తుందని పేర్కొన్నారు భారతదేశ రాజ్యాంగం పట్ల ప్రతి ఒక్కరు అవగాహన పెంచుకోవాలని, దాన్ని చదవాలని, అనుసరించాలని, దానికి కట్టుబడి ఉండి, భవిష్యత్తులో దేశ అభివృద్ధికి కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సెక్రెటరీ దయ్యాల సదానందం, వార్డు సభ్యులు మెరుగు విజయ్, మహమ్మద్ అమీర్, చల్లా విష్ణువర్ధన్ రెడ్డి, ముద్ర పోయిన శ్రీకాంత్, దేవన బోయిన విజేందర్, మౌటం మౌనిక కృష్ణంరాజు, యాట శ్రావణి వినీత్, కందిక ఉమా వెంకన్న, పంచాయితీ సిబ్బంది శ్రీలత, రాధిక తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి.

ప్రతి ఒక్కరూ అంబేద్కర్ ఆశయాలను అనుసరించాలి లేలిజాల రవీందర్.





**పోరు తెలంగాణ న్యూస్ ప్రతినిధి యువ కిషోర్ పటాన్చెరు నియోజకవర్గం ఏప్రిల్ 14:** డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా భారతీనగర్ డివిజన్ లో ఏర్పటు చేసిన సమావేశానికి ముక్య అతిధిగా లేలిజాల రవీందర్ ఆహ్వానించడం జరిగినది ఈ కార్యక్రమములో ఆయన డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ కి నివాళిని అర్పించారు. భారత రాజ్యాంగ నిర్మాత, సామాజిక న్యాయానికి మార్గదర్శి అయిన డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఘన నివాళి.అంబేద్కర్ కోట్లాది పీడిత, అణగారిన వర్గాల జీవితాల్లో వెలుగునింపిన మహానేత అని కొనియాడారు. సమానత్వం, స్వేచ్ఛ, సోదరభావం అనే విలువలను భారత సమాజానికి అందించిన గొప్ప దార్శనికుడిగా అంబేద్కర్ చిరస్థాయిగా నిలిచిపోతారని అన్నారు.రాజ్యాంగ రూపకల్పనలో అంబేద్కర్ కృషి అపారమని, ప్రతి భారతీయుడు గౌరవించే ప్రజాస్వామ్య వ్యవస్థకు ఆయనే పునాది వేశారని పేర్కొన్నారు. సామాజిక అసమానతలు, అణచివేతకు వ్యతిరేకంగా జీవితాంతం పోరాడిన అంబేద్కర్ ఆలోచనలు నేటికీ ప్రాసంగికమేనని ఆయన తెలిపారు. ప్రతి ఒక్కరూ అంబేద్కర్ ఆశయాలను అనుసరించి సమానత్వంతో కూడిన సమాజ నిర్మాణానికి కృషి చేయాలని జైపాల్ పిలుపునిచ్చారు. విద్య, హక్కులు, అవకాశాల్లో సమానత్వం సాధించడమే ఆయనకు నిజమైన నివాళి అవుతుందని చెప్పారు. ఈ జయంతి సందర్భంగా దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న కార్యక్రమాలు అంబేద్కర్ మహోన్నత సేవలను మరొకసారి గుర్తు చేస్తున్నాయని, యువత ఆయన స్ఫూర్తితో ముందుకు సాగాలని ఆయన ఆకాంక్షించారు. అంతిమంగా, భారతదేశాన్ని సమానత్వం, న్యాయం, సౌభ్రాతృత్వం మార్గంలో నడిపించిన అంబేద్కర్ సేవలు ఎన్నటికీ మరువలేనివని పేర్కొన్నారు.

## నేడు ప్రపంచ కళా దినోత్సవం.






**పోరు తెలంగాణ ఓదెల ప్రతినిధి రవీంద్ర చారి:** తన మనసును కుంచెగ మలచి హృదయంలోని చిత్రాన్ని కుంచె తో రంగులద్దినా చిత్రకారుల సృజనాత్మకత కలల ప్రాముఖ్యత కళాకారుల కృషిని గుర్తించలేకపోతున్నాయి ప్రభుత్వాలు నేడు ప్రపంచ కళా దినోత్సవ సందర్భంగా కళాకృతులకు, సమాజానికి మధ్య ఉన్న సంబంధాలను బలోపేతం చేయడానికి కళాత్మక వ్యక్తికరణాల వైవిధ్యం పై మరింత అవగాహనను ప్రోత్సహించడానికి కళాకారుల అభివృద్ధికి ప్రభుత్వం చొరవ చూపాలి . ఆధునిక రంగంలో కళాకారులు కటిక పేదరికంలో బతుకు బండి లాగుతున్నారు మార్కెట్లో ఫ్లెక్సీ ప్రింటింగ్ తో పాటు డిజిటల్ ప్రింటింగ్ వచ్చి కళాకారుల పొట్ట కొడుతున్నాయి . ఒకప్పుడు కుంచె పట్టిన కళాకారులు నేడు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రం అభివృద్ధి బాటలో నడుస్తుంది. ప్రజా ప్రభుత్వంలో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో ఉన్న చిత్ర కళాకారులను ఆదుకుంటారని వేడుకుంటున్నారు.

## మైనర్ డ్రైవర్ల తల్లిదండ్రులకు కౌన్సిలింగ్

ఎస్ ఐ దీకొండ రమేష్



**పోరు తెలంగాణ ఓదెల ప్రతినిధి రవీంద్ర చారి:** భారతరత్న డా. బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా, ఓదెల మండలంలో పోత్కపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని పొత్కపల్లి, గుంపుల, గుడెం, బాయమ్మపల్లి, కొలనూర్ మరియు పొత్కపల్లి పీఎస్ పరిధిలోని అన్ని గ్రామాల్లో 'అరైవ్-అలైవ్' రోడ్స్ సేఫ్టీ అవగాహన కార్యక్రములో 18 ఏళ్ల లోపు మైనర్లు డ్రైవింగ్ చేస్తున్న వారి తల్లిదండ్రులకు ప్రత్యేక కౌన్సిలింగ్ ఈ సందర్భంగా ఎస్సై దీకొండ రమేష్ మాట్లాడుతూ, మైనర్ డ్రైవింగ్ శిక్ష: మోటార్ వెహికల్ యాక్ట్ ప్రకారం 3 సంవత్సరాల జైలు, 25,000 జరిమానా, వాహనం స్క్రాప్‌గా మార్చడం. తల్లిదండ్రుల బాధ్యత: పిల్లలకు వాహనాలు అందించడం పరోక్ష అపరాధం---జరిమానా, డ్రైవింగ్ లైసెన్స్ రద్దు. రోడ్స్ సేఫ్టీ నియమాలు: హెల్మెట్ తప్పనిసరి, సీట్ బెల్ట్ వాడటం, స్పీడ్ లిమిట్ పాటు, మద్యం/మొబైల్ ఫోన్ నిషేధం, డిఫెన్సివ్ డ్రైవింగ్. కౌన్సిలింగ్‌లో పాల్గొన్న తల్లిదండ్రులు పిల్లల రోడ్డు భద్రతను నిర్ధారించి, మైనర్ డ్రైవింగ్ పూర్తిగా ఆపుతామని ప్రతిజ్ఞ చేశారు. 'అరైవ్-అలైవ్' ఉద్యమంలో భాగంగా రోడ్డు మరణాలను 30% తగ్గించే లక్ష్యంతో ఓదెల మండల వ్యాప్తంగా ఇలాంటి కార్యక్రమాలు కొనసాగుతాయని చెప్పారు.

## బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్.



**పోరు తెలంగాణ న్యూస్ ప్రతినిధి యువకిశోర్ పటాన్చెరు నియోజకవర్గం ఏప్రిల్ 14:** పటాన్చెరు నియోజకవర్గం రామచంద్రపురం పట్టణంలో భారత రాజ్యాంగ నిర్మాత, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి బాబాసాహెబ్ డా. బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా రాంచంద్రపురం లోని వారి విగ్రహానికి ఎమ్మెల్సీ అంజిరెడ్డి. సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి గోదావరి అంజి రెడ్డి . పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు కృష్ణమూర్తి, నందరెడ్డి, రాఘవేందర్ రెడ్డి, నారాయణరావు. శ్రీనివాసరావు. ప్రభాకర్. శరత్. కనకరాజు. జి మల్లేష్. రాములు.పద్మావతి, కవిత. రాజేశ్వరి. మల్లేశ్వరి.ఇతర సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ జయంతి సందర్భంగా మాతృ హృదయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నదానం



**పోరు తెలంగాణ ప్రతినిధి బాల్కొండ (భూమేశ్వర్):** ముప్కాల్ మండల కేంద్రంలోని డా; బీ ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా ఎస్ కె పి ఫౌండేషన్ అధ్యక్షులు శివకృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని మాతృ హృదయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బస్సాపూర్ గ్రామంలో పేద కార్మికులకు ఏర్పాటు చేశారు.ఇందులో అధ్యక్షులు మాన్పూర్ భూమేశ్వర్,ఉపాధ్యక్షులు మారుతి ఏనుగందుల, జనరల్ సెక్రటరీ జిల్లా నర్సాగౌడ్,ట్రెజరర్ గుండెం రమేష్, మరియు ఎగ్జిక్యూటివ్ మెంబర్ శ్రీరామ్,పత్రిక ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ జయంతి సందర్భంగా ఫ్రీడమ్ పార్క్ యూత్ అన్నదాన కార్యక్రమం.

కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాద్రి పృథ్వీరాజ్.



**పోరు తెలంగాణ న్యూస్ ప్రతినిధి యువకిశోర్ పటాన్చెరు నియోజకవర్గం ఏప్రిల్ 14:** పటాన్చెరువు పట్టణంలోని ఫ్రీడమ్ పార్క్ వద్ద డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా అంబేద్కర్ కాలనీ యువకులు హృదయపూర్వకంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ మహత్తర కార్యక్రమానికి అతిథిగా హాజరైన మాద్రి పృథ్వీరాజ్ స్వయంగా అన్నదానం వితరణ చేసి, సేవాభావాన్ని చాటారు. ఈ కార్యక్రమంలో యువజన అంబేద్కర్ సమితి అధ్యక్షులు కృష్ణ , అంబేద్కర్ కాలనీకి చెందిన నర్సింగ్ రావు, మనోహర్, వినోద్, దినేష్, సాయి తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.సామాజిక సేవ అంటే ఇదే. అన్నదానం చేయడం అంటే కేవలం ఆహారం పంచడం కాదు, ప్రేమను, మనసును పంచడం. అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా సమానత్వం, సేవా భావం పెంపొందించడం మన అందరి బాధ్యత. జ్ఞానం, సమానత్వం, సేవ ఇవే అంబేద్కర్ చూపిన మార్గం.

## ముధోల్ మండలంలో ఘనంగా డా.బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు




**ముధోల్, ఏప్రిల్ 14 (పోరు తెలంగాణ న్యూస్):** ముధోల్ మండల కేంద్రంతో పాటు మండలంలోని పలు గ్రామాల్లో మంగళవారం భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. గ్రామాల్లోని అంబేద్కర్ విగ్రహాలకు వివిధ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు, దళిత సంఘ నాయకులు, గ్రామస్తులు పూలమాలలు వేసి జయంతి వేడుకలు నిర్వహించారు. దేశంలో అంబేద్కర్ చేసిన సేవలు మరువలేనిదని అన్నారు. అన్ని వర్గాల ప్రజలకు సముచిత న్యాయం జరిగేలా రాజ్యాంగాన్ని రూపొందించారని అన్నారు. ఆ మహానుభావుడి ఆశయాలు కొనసిసాగద్దామని పిలుపునిచ్చారు. ఆయా ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు, నాయకులు బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామ సర్పంచ్ షబానా బేగం ఏజాజ్ ఉద్దీన్, ఉప సర్పంచ్ లావణ్య సాయినాథ్, అదేవిధంగా వ్యవసాయ పరిశోధన స్థానంలో శాస్త్రవేత్త డా.దినేష్ రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అంబేద్కర్ చౌరస్తా వద్ద అంబేద్కర్ విగ్రహానికి వివిధ పార్టీల నాయకులు పూలమాలలు వేసి వారి సేవలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా పార్టీల నాయకులు, వార్డు సభ్యులు, అంబేద్కర్ సంఘం నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ సేవలు చిరస్మరణీయం: మోహన్ రావు పాటిల్



**భైంసా, ఏప్రిల్ 14 (పోరు తెలంగాణ న్యూస్):** భైంసా: స్థానిక జిన్నింగ్ అండ్ ప్రెస్సింగ్ ఫ్యాక్టరీలో మోహన్ రావు పాటిల్ ప్రజా ట్రస్ట్ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ మోహన్ రావు పాటిల్ బాబాసాహెబ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, స్వేచ్ఛ, సమానత్వం, సామాజిక న్యాయం కోసం పోరాడిన మహానుభావుడు డా. బీఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. దేశంలోని ప్రతి పౌరుడికి సమాన హక్కులు కల్పించేందుకు ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రజా ట్రస్ట్ లైబ్రరీ అభ్యర్థులు, కాసారి రామకృష్ణ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి.




**పోరు తెలంగాణ ప్రతినిధి. హుస్నాబాద్:** హుస్నాబాద్‌లో డా. బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ హుస్నాబాద్ ఇంచార్జ్ తగరపు శ్రీనివాస్, చిగురుమామిడి మండల ఇంచార్జ్ చిట్యాల సూరజ్, హుస్నాబాద్ పట్టణ అధ్యక్షుడు జేరిపోతుల సంజీవ్, ఉపాధ్యక్షుడు నేవూరి పవన్ కుమార్ మరియు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అంబేద్కర్ గారి సేవలను స్మరించుకుంటూ నాయకులు ఆయన ఆశయాలను కొనసాగించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది.

# అంబేద్కర్ ఆశయ సాధన కోసం కృషి చేయాలి.

భారత రాజ్యాంగమే ఈ దేశానికి శ్రీరామరక్ష.

మాజీ సర్పంచ్ ఓరుగంటి వెంకటేష్ గౌడ్.



**మహేశ్వరం, ఏప్రిల్ 14, పోరు తెలంగాణ న్యూస్ ప్రతినిధి:** అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని కొర్రెముల గ్రామ మాజీ సర్పంచ్ ఓరుగంటి వెంకటేష్ గౌడ్ తెలిపారు. మంగళవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా పరిధిలోని కొర్రెముల గ్రామంలో ఏర్పాటు చేసిన 135వ అంబేద్కర్ జయంతి కార్యక్రమంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అంబేద్కర్ సంఘం గ్రామ అధ్యక్షుడు పసుమాల బాలరాజ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా ఓరుగంటి వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ.. అంబేద్కర్ రాజ్యాంగం ఫలితాలను నేటికీ ఎందరో అనుభవిస్తున్నారని ఆయన గుర్తు చేశారు. ఆయన రాసిన రాజ్యాంగం ద్వారానే ఎందరో ఉన్నత పదవులలను అనుభవిస్తున్నారని తెలిపారు. ఆయన రాజ్యాంగమే రాయకపోయి ఉంటే ఈ గ్రామానికి నాకు సర్పంచ్ పదవి రాకపోతుండేనని అన్నారు. ఆయన రాసిన రాజ్యాంగ ఫలాల ద్వారానే నేటికీ సకల వైభోగాలను అనుభవిస్తున్నామని తెలిపారు. అంబేద్కర్ ను కొన్ని వర్గాలకు పరిమితం చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తపరిచారు. అంబేద్కర్ సబ్బండ కులాలకు, వర్గాలకు ఒక దిక్సూచిగా నిలుస్తున్నాడని, ఆయన అందరి వాడని గుర్తు చేశారు. ఆయన ఆశయ సాధన కోసం కృషి చేసినప్పుడే ఆ మహా నాయకునికి ఘనమైన నివాళులు అర్పించిన వారమవుతామని ఆయన పేర్కొన్నారు. అనంతరం కొర్రెముల గ్రామం అంబేద్కర్ సంఘం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పసుమాల కృష్ణ, మాజీ ఉప సర్పంచ్ నాగార్జున, మాజీ వైస్ ఎంపీపీ గ్యార లక్ష్మయ్య, మాజీ వార్డు సభ్యులు కోళ్ల యాదగిరి, రవికుమార్, బాబు, స్వామి, ఆంజనేయులు, రమేష్, మన్యం, గోవర్ధన్, బిజెపి పార్టీ, అంబేద్కర్ సంఘం నాయకులు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## భారతరత్న డా" బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన జనసేన పార్టీ నాయకులు.



**పోరు తెలంగాణ మంచిర్యాల జిల్లా ప్రతినిధి. :-** మందమర్రి పట్టణంలోభారతరత్న డా" బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా జనసేన పార్టీ రాష్ట్ర యువజన విభాగం ఆడక్ కమిటీ మెంబర్ మాయ రమేష్. జిల్లా సీనియర్ నాయకులు ఆవుల సాగర్ ఆధ్వర్యంలో వారి విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన జనసేన పార్టీ నాయకులు. భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా మందమరి పట్టణంలోని సింగరేణి హైస్కూల్ ముందు ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీనియర్ నాయకులు ఆవుల సాగర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఉమ్మడి ఆదిలాబాద్ యువజన విభాగం ఉపాధ్యక్షులు పిట్టల సుధాకర్, ఇప్ప వెంకటేష్, సత్యనారాయణ తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అమీర్ పేట్ బి ఆర్ ఎస్ పార్టీ నూతన కార్యవర్గం ఎన్నిక..



**మహేశ్వరం, ఏప్రిల్ 14, పోరు తెలంగాణ న్యూస్ ప్రతినిధి:** అమీర్ పేట్ బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ కార్యవర్గాన్ని సహకార బ్యాంకు వైస్ చైర్మన్ దేవరంపల్లి వెంకటేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో నూతన కమిటీని మంగళవారం నియమించారు. గౌరవాధ్యక్షులు ఎర్ర ప్రవీణ్ కుమార్, కార్యనిర్వాక అధ్యక్షులు నీరటి జగన్, ప్రధాన కార్యదర్శి ఎర్రవల్లి దేవేందర్ గౌడ్ ఉపాధ్యక్షులు దేవేందర్, బాలరాజ్ కోశాధికారి రాజు కార్యవర్గ సభ్యులు వర్కల అంజయ్య, తాళ్ల మహేష్ గౌడ్ అమీర్పేట్ యూత్ కమిటీ గౌరవాధ్యక్షుడుగా చాకలి ప్రభు, కార్యనిర్వాక అధ్యక్షులు చాకలి శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి అబ్బాని మణికంఠ చారి ఉపాధ్యక్షులు సాయి కుమార్ రెడ్డి, వినయ్ కుమార్ కోశాధికారి ఆవుల కమల్ కార్యవర్గ సభ్యులు దినకర్ నల్ల పవన్ బీసీ సెల్ గౌరవ అధ్యక్షులు తాళ్ల మల్లేష్ గౌడ్ ప్రధాన కార్యదర్శి కమల్ ప్రసాద్ ఉపాధ్యక్షులు కొత్తపల్లి రాజు, కంది పోచయ్య కోశాధికారి నేదునూరి లక్ష్మయ్య కార్యవర్గ సభ్యులు శేఖర్, శ్రీశైలం, కంది శ్రీశైలం ఎస్సీ సెల్ గౌరవాధ్యక్షులు హైతాబాద్ శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి నల్ల పవన్ కుమార్ ఉపాధ్యక్షులు ఎర్ర రాణ ప్రతాప్ లను ఎన్నుకున్నారు.

# అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేద్దాం

– భద్రాచలం ఎమ్మెల్యే... తెల్లం వెంకట్రావు.





**చర్ల ఏప్రిల్ 14 పోరుతెలంగాణ జిల్లా ప్రతినిధి కూరపాటి దాసు:** దేశంలో అన్ని వర్గాల ప్రజలకు సముచిత న్యాయం జరిగేలా రాజ్యాంగాన్ని రూపొందించిన మహానీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధన కోసం మనమంతా కృషి చేద్దామని భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు అన్నారు. మంగళవారం భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతిని పురస్కరించుకొని అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో అంబేద్కర్ సెంటర్ వద్ద జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.జయంతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, పలువురు అధికారులు,రాజకీయ నాయకులు, సర్పంచులతో కలిసి ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ అధ్యక్షులు తోటమల్ల రమణమూర్తి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ భారతదేశాన్ని ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా నిలబెట్టిన గొప్ప దార్శనికుడు అంబేద్కర్ అని కొనియాడారు. అటువంటి మహనీయుని ఆశయాలకు అనుగుణంగా ప్రభుత్వం అనేక అభివృద్ధి కార్యక్రమాలతో ముందుకు సాగుతుందని వెల్లడించారు..ఈ కార్యక్రమంలో ఎస్ఐలు ఆర్ నర్సిరెడ్డి, పి కేశవ్, పంచాయితీ కార్యదర్శి తోకల సురేష్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి నల్లపు దుర్గాప్రసాద్,సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు,పంచాయతీ ఉప సర్పంచ్ కాపుల కృష్ణార్జునరావు, ప్రముఖ కాంట్రాక్టర్ కొటెరు శ్రీనివాసరెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బండారు రామకృష్ణ, చీమలమర్రి మురళీకృష్ణ, పోలిన లంక రాజు, జిల్లా టిడిపి నాయకులు, రైతు క్లబ్ చైర్మన్ కొత్తపల్లి రామాంజనేయులు, ఆటో యూనియన్ అధ్యక్షులు పామర్రు బాలాజీ,ఆత్మ కమిటీ చైర్మన్ ఇందల బుచ్చిబాబు, అంబేద్కర్ విగ్రహ నిర్మాణ, జయంతి ఉత్సవ కమిటీ సమన్వయకర్త కొంగూరు రమణారావు, అంబేద్కర్ విగ్రహ నిర్మాణ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు తడికల లాలయ్య,మచ్చా రామారావు, జయంతి ఉత్సవ కమిటీ అధ్యక్షులు, సీనియర్ పాత్రికేయులు దొడ్డా ప్రభుదాస్, కొంగూరు నరసింహారావు, కమిటీ కార్యదర్శి బందెల చంటి, కాళ్ళ కృష్ణ,తోటమల్ల విజయరావు, తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు





**పోరు తెలంగాణ జూలూరుపాడు ప్రతినిధి సురేష్:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండల కేంద్రంలోని వెంగన్నపాలెం అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా చిత్రపటానికి పాలాభిషేకం,రోడ్డు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథి పాల్గొన్న సిద్దిల రవి అంబేద్కర్ ఫెలోషిప్ అవార్డు గ్రహీత మాట్లాడుతూ రాజ్యాంగ సభ డ్రాఫ్టింగ్ కమిటీ చైర్మన్గా ఆయన రాజ్యాంగాన్ని రూపొందించి సమానత్వం,స్వేచ్ఛ,న్యాయం అనే మూల సూత్రాలను దేశానికి అందించారు.ఆయన రచించిన రాజ్యాంగం ఇప్పటికీ ప్రపంచంలోనే అతి ప్రగతిశీలమైనదిగా ప్రశంసలు అందుకుంటోంది.అస్పృశ్యత,కుల వ్యవస్థపై ఆయన తీవ్ర స్థాయిలో పోరాటాలు చేశారు. సమసమాజ స్వాప్నికుడు,దళిత బహుజన వర్గాల ఆశాజ్యోతి,భారత రాజ్యాంగ నిర్మాత,భారతరత్న డా. బి.ఆర్. అంబేద్కర్ అని వారు కొనియాడారు..... ఈ కార్యక్రమంలో వెంగన్నపాలెం అంబేద్కర్ యూత్, నాగరాజు,పవన్,నరేందర్, ఇ.నాగరాజు,ఎమ్మార్పీఎస్ సాయికుమార్,దళిత నాయకులు కిరణ్,బీసీ సంఘం నాయకులు బాపట్ల మురళి,వేపూరు నరసింహారావు,తంబర్ల పుల్లారావు, చపాలమడుగు నర్సింహారావు,మోదుగు ప్రభాకర్,మోదుగు ఆధామ్ బిఆర్ఎస్ రామ్మూర్తి,కాకటి కృష్ణ, గార్లపాటి వెంకటి,కొమ్మిగిరి అప్పారావు చంగల నరసింహారావు,మాల మహానాడు నాయకులు ఇల్లంగి తిరుపతి,పోతురాజు రామారావు,ప్రభాకర్,ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

# టీఎన్జీవో కేంద్ర సంఘం అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి కి ఘనంగా సన్మానం.





**పోరు తెలంగాణ ప్రతినిధి మంచిర్యాల జిల్లా:** రెండవ సారి ఏకగ్రీవంగా ఎన్నికైన టీఎన్జీవో కేంద్ర సంఘం అధ్యక్షులుగా మారం జగదీశ్వర్ కి ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్ ఎం హుస్సేనీ ముజీబ్ కి టీఎన్జీవో భవన్ నాంపల్లి హైదరాబాద్ లో మంచిర్యాల టీఎన్టీవో జిల్లా అధ్యక్షులు గడియారం శ్రీహరి ఆధ్వర్యంలో శుభాకాంక్షలు తెలియజేసి ఘనంగా సన్మానం చేయడం జరిగినది. ఈ సందర్భంగా మంచిర్యాల జిల్లా అధ్యక్షులు గడియారం శ్రీహరి కేంద్ర సంఘం అధ్యక్షులు మారం జగదీశ్వర్ కి ఉద్యోగుల సమస్యలపై చర్చించడం జరిగినది. దీనికిగాను కేంద్ర సంఘం అధ్యక్షులు మారం జగశ్వర్ తొందరలోనే ముఖ్యమంత్రి తో సమావేశం ఏర్పాటు చేసి ఉద్యోగుల సమస్యలకు పరిష్కారం లభించే విధంగా చర్యలు చేపడుతున్నామని తెలపడం జరిగినది. మరియు టిఎన్జీవో మంచిర్యాల జిల్లా మాజీ కార్యదర్శి భూముల రామ్మోహన్ సేవలను గుర్తు చేస్తూ సన్మానం చేయడం జరిగినది. మరియు టీఎన్జీవో మంచిర్యాల జిల్లాలో ఏర్పడిన క్యాజువల్ వేకెన్సీలు కేంద్ర సంఘం అధ్యక్షులు మారం జగదీశ్వర్ అధ్యక్షతన కో ఆప్షన్ పద్ధతిలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది. టీఎన్జీవో మంచిర్యాల జిల్లా కార్యదర్శి గా బొడ్డు శ్రావణ్ కుమార్ ని ఆర్గనైజింగ్ సెక్రటరీ గా మెషిన్ అహ్మద్ ని స్పోర్ట్స్ సెక్రటరీ గా కుమార్ ని ఎన్నుకోవడం జరిగినది. తదుపరి నూతనంగా ఎన్నికైన మంచిర్యాల జిల్లా కార్యదర్శి బొడ్డు శ్రావణ్ కుమార్ ని మరియు ఆర్గనైజింగ్ సెక్రటరీ మోసిన్ అహ్మద్ ని స్పోర్ట్స్ సెక్రటరీ కుమార్ ను కేంద్ర సంఘం అధ్యక్షులు మరియు ప్రధాన కార్యదర్శి మరియు టీఎన్జీవో మంచిర్యాల జిల్లా అధ్యక్షులు కేంద్ర సంఘం కార్యదర్శి అసోసియేట్ అధ్యక్షులు మరియు కార్యవర్గ సభ్యులు అందరూ శుభాకాంక్షలు తెలిపి ఘనంగా సన్మానం చేయడం జరిగినది. ఈ సన్మాన కార్యక్రమంలో టీఎన్జీవో కేంద్ర సంఘం కార్యదర్శి పొన్న మల్లయ్య అసోసియేట్ అధ్యక్షులు శ్రీపతి బాపురావు టీఎన్జీవో మంచిర్యాల జిల్లా మాజీ అధ్యక్షులు కందుకూరి సురేష్ బాబు ఆదిలాబాద్ జిల్లా మాజీ అధ్యక్షులు సంద అశోక్ కోశాధికారి సతీష్ కుమార్ ఉపాధ్యక్షులు రామ్ కుమార్ , తిరుపతి , నరేందర్ మంచిర్యాల యూనిట్ అధ్యక్షులు నాగుల గోపాల్ కార్యదర్శి అజయ్ ప్రశాంత్ బెల్లంపల్లి యూనిట్ అధ్యక్షులు వెంకటేష్ లక్షెట్టిపేట యూనిట్ అధ్యక్షుడు శ్రీనివాస్ చెన్నూర్ యూనిట్ అధ్యక్షులు వేణు కన్నెపల్లి యూనిట్ అధ్యక్షులు పద్మనాభం తదితరులు పాల్గొన్నారు..

## ఛాంపియన్స్ కరాటే డు అకాడమీ బెల్ట్ ప్రదానోత్సవం.



**పోరు తెలంగాణ కరీంనగర్ జిల్లా ప్రతినిధి. ఏప్రిల్. 14,2026:** కరీంనగర్ లోని స్థానిక భగత్ నగర్ బృందావన్ గార్డెన్స్ లో కిడ్జ్ గురుకుల్ పాఠశాల విద్యార్థులకు ఛాంపియన్స్ కరాటే డు అకాడమీ చీఫ్ ప్రసన్న క్రిష్ణ ఆధ్వర్యంలో కరాటే విద్యార్థుల కి గ్రేడింగ్ టెస్ట్, బెల్ట్ ప్రదానోత్సవం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కిడ్జ్ గురుకుల్ పాఠశాల చైర్మన్ అనిల్ కుమార్, అధ్యాపక బృందం , అకాడమీ కి చెందిన ఇనిస్టక్టర్స్ వినోద్, దేవేందర్, వైష్ణవి, విద్యార్థుల తల్లితండ్రులు హాజరు అయ్యారు.ముఖ్య అతిథులు గ కిడ్జ్ గురుకుల్ పాఠశాల చైర్మన్ అనిల్ కుమార్ మాట్లాడుతూ ఈ రోజులలో జరుగుతున్నటువంటి సంఘ విద్రోహ శక్తులను ఎదుర్కోవడానికి మరి ముఖ్యంగా అమ్మాయిలు ఆత్మరక్షణ కోసం కరాటే చాలా ముఖ్యమని తెలిపారు. బెల్ట్స్ ప్రధాన కార్యక్రమం అనంతరం అకాడమీ చీఫ్ ప్రసన్న క్రిష్ణ ని పాఠశాల చైర్మన్ అనిల్ కుమార్, శాలువతో సత్కరించారు.అనంతరం అకాడమీ చీఫ్ ప్రసన్న క్రిష్ణ మాట్లాడుతూ మమ్మల్ని ప్రోత్సహిస్తున్న కిడ్జ్ గురుకుల్ పాఠశాల చైర్మన్ అనిల్ కుమార్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# అంబేద్కర్ ఆలోచనలు ప్రజలకు మార్గదర్శకం.

దేశ ప్రజలకు భారత రాజ్యాంగమే శ్రీరామరక్ష..

నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి.





**మహేశ్వరం, ఏప్రిల్ 14, పోరు తెలంగాణ న్యూస్ ప్రతినిధి:** అంబేద్కర్ ఆలోచనలు దేశ ప్రజలకు మార్గదర్శకంగా నిలుస్తున్నాయని నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మహేశ్వరంలో అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రపంచ దేశాలు అంబేద్కర్ ఆలోచనలను పరిగణలోకి తీసుకొని ముందుకు సాగుతున్నాయని అన్నారు. పేద అట్టడుగు వర్గాల ప్రజలకు రాజ్యాంగాన్ని రాసి వారికి ఆదర్శంగా నిలిచారని ఆయన గుర్తు చేశారు. భారతదేశ ప్రజలకు అంబేద్కర్ రాసిన రాజ్యాంగమే శ్రీరామరక్ష అని ఆయన పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు అంబేద్కర్ అడుగుజాడల్లో నడిచి ఆయన ఆశయ సాధన కోసం కృషి చేయాలని ఆయన సూచించారు. అనంతరం సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు కాకి ఈశ్వర్ జన్మదిన సందర్భంగా ఆయనకు కేక్ తినిపించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ సభావత్ కృష్ణ నాయక్, వైస్ చైర్మన్ యాదయ్య, శివగంగ దేవాలయం చైర్మన్ అల్లె కుమార్, ఉప్పుగడ్డ సర్పంచ్ నెనావత్ రాజు నాయక్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బంగారు గల్ల లాజర్, ప్రధాన కార్యదర్శి హాజీ బాబా, మహేశ్వరం మండల సమన్వయ కమిటీ చైర్మన్ మల్లేష్ యాదవ్, ఫ్యూచర్ సిటీ జేఏసీ చైర్మన్ వత్తుల రఘుపతి, రంగారెడ్డి జిల్లా కబడ్డీ అసోసియేషన్ చైర్మన్ మద్ది కరుణాకర్ రెడ్డి, నియోజకవర్గం కార్మిక శాఖ అధ్యక్షుడు శివ నాయకులు జంగయ్య ముదిరాజ్, ఆవుల యాదయ్య, ప్రశాంత్ రెడ్డి, రాఘవేందర్ రెడ్డి, ఇంద్రకంటి నరసింహ గౌడ్, పాండు నాయక్, హరికిషన్ గౌడ్, దోమ శ్రీనివాస్ రెడ్డి, రాకేష్, హరికృష్ణ ముదిరాజ్, శెట్టి అశోక్, తిరుపతయ్య, దేవేందర్, శంకర్, శ్రీశైలం, సన్నీ కుమార్, రవి నాయక్, యాదయ్య, చందు, మల్లేష్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ అడుగుజాడల్లో నడవాలి..

సర్పంచ్ ఆలూరి జగదీష్.



**మహేశ్వరం, ఏప్రిల్ 14, పోరు తెలంగాణ న్యూస్ ప్రతినిధి:** అంబేద్కర్ అడుగుజాడలో ప్రతి ఒక్కరు నడవాలని హబీబుల్లగూడ గ్రామ సర్పంచ్ ఆలూరి జగదీష్ పేర్కొన్నారు. మంగళవారం అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి హబీబుల్లగూడ గ్రామ పెద్దలతో కలిసి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రపంచ దేశాలు హర్షించదగ్గ నాయకుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని చెప్పారు. అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన కోరారు. అంబేద్కర్ ఆలోచనలు ఎప్పటికీ మార్గదర్శకంగా ఉంటాయని చెప్పారు. అట్టడుగు వర్గాల అభ్యున్నతికి అంబేద్కర్ ఎంతో సేవ చేశాడని ఆయన గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ మంద రాజేందర్, వార్డు సభ్యులు కరుణాకర్, యాదగిరి, రాజేశ్వరి శివాజీ, జ్యోతి, గ్రామ పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి పినపాక పట్టి నగర్ లో ఘన నివాళులు






**బూర్గంపాడు ఏప్రిల్ 14 తెలంగాణ జిల్లా ప్రతినిధి కూరపాటి దాసు:** భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ భీమ్‌రావ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా బూర్గంపాడు మండలంపినపాక పట్టి నగర్ లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ సర్పంచ్ బానోత్ పద్మ వైస్ ప్రెసిడెంట్ తోట మల్ల వెంకట్ రమణ ఇరువురు కలిసిఅంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అణగారిన వర్గాల కోసం అవమానాలను ఎదుర్కొంటూ, అంటరానితనానికి వ్యతిరేకంగా నిరంతరం పోరాడిన మహోన్నత వ్యక్తి అంబేద్కర్ అని పేర్కొన్నారు. కుల నిర్మూలన కోసం, సమాన హక్కుల కోసం అక్షర జ్ఞానాన్ని ఆయుధంగా మార్చుకున్న మహానుభావుడు అని కొనియాడారు. "తరతరాల చీకటిని తరిమి వెలుతురై ఉదయించిన అఖండ అక్షర జ్యోతి అంబేద్కర్" అని ఆయన పేర్కొన్నారు స్వేచ్ఛా భావాల విలువను చాటి చెప్పిన అంబేద్కర్ ఆలోచనలు నేటికీ సమాజానికి దిశానిర్దేశం చేస్తున్నాయని అన్నారు. సీనియర్ రిపోర్టర్ అంబేద్కర్ వాది కూరపాటి దాసు మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్య పోరాటం మధ్యలో కులవ్యవస్థలో నలిగిన పీడిత ప్రజలకు ధృవతారగా నిలిచిన నాయకుడు అంబేద్కర్ అని, ఆయన చూపిన మార్గం సమానత్వ సమాజ నిర్మాణానికి దారితీసిందని వివరించారు. ఆర్థికవేత్తగా, రాజకీయవేత్తగా, సామాజిక సంస్కర్తగా అంబేద్కర్ చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. దళితులు, మహిళలు, కార్మికుల హక్కుల కోసం ఆయన చేసిన పోరాటం దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిందన్నారు. భారత రాజ్యాంగాన్ని రూపుదిద్దిన మహనీయుడిగా ప్రతి పౌరుడికి సమాన హక్కులు, అవకాశాలు కల్పించిన అంబేద్కర్ ఆలోచనలు నేటి తరానికి మార్గదర్శకమని తెలిపారు. అంబేద్కర్ వాది తోట మల్ల సురేష్ మాట్లాడుతూ రిజర్వేషన్ల ద్వారా సామాజిక న్యాయం సాధించేందుకు ఆయన చేసిన కృషి అపూర్వమని పేర్కొన్నారు. అంబేద్కర్ జయంతి సందర్భంగ గ్రామపంచాయతీ కార్యాలయం నందు సర్పంచ్ వైస్ ప్రెసిడెంట్ పాలకవర్గం కలిసి అంబేద్కర్ ఫోటో కి పూలమాలేసి ఘనంగా నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి భానోత్ విజయ్ పాలక వర్గ సభ్యులు పాగోల వినయ్ హలవత్ శ్రీను అంగనవాడి టీచర్స్ ఆశ వర్కర్స్ పారిశుద్ధ కార్మికులు తోటమాల పుల్లయ్య నాయకులు బందెల ప్రభాకర్ కొట్టేప్రదీప్ కొట్టే శీను కొట్టే నాగయ్య దోమల అశోక్ కొప్పుల రాము కొప్పుల ప్రసాద్ ప్పాల్గొన్నారు

## కోమన్ పల్లి గ్రామంలో అంబేద్కర్ జయంతి వేడుకలు

అన్నదానం నిర్వహించిన డాక్టర్ స్రవంతి



ఆర్మూర్ డివిజన్ లోని కోమన్ పల్లి గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా సర్పంచ్ గొల్లపల్లి కావ్య, ప్రవీణ్ గౌడ్, మరియు డాక్టర్ స్రవంతి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో గట్కు పోషన్న, పంచాయతీ సెక్రెటరీ నవీన్ అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు, మరియు గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు, పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. అనంతరం అంబేద్కర్ జయంతి సందర్భంగా డాక్టర్ స్రవంతి అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.అందుకు గ్రామ ప్రజలు, గ్రామ పెద్దలు, యూత్ సభ్యులు, అంబేద్కర్ యువజన సంఘాలు, తమ వంతు కృషి చేయడానికి ముందుకు వచ్చారు.

# అంబేడ్కర్ జయంతి వేడుకలు,

పోలీస్ 'అరైవ్-అలైవ్' రోడ్స్ సేఫ్టీ కార్యక్రమం

ఎస్ ఐ దీకొండ రమేష్





**పోరు తెలంగాణ ఓదెల ప్రతినిధి రవీంద్ర చారి:** భారతరత్న డా. బి.ఆర్. అంబేడ్కర్ 135వ జయంతి సందర్భంగా,ఓదెల మండలంలో పోత్కపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని పొత్కపల్లి, గుంపుల, గుడెం, బాయమ్మపల్లి, కొలనూర్ , పొత్కపల్లి పీఎస్ పరిధిలోని అన్ని గ్రామాల్లో 'అరైవ్-అలైవ్' రోడ్స్ సేఫ్టీ అవగాహన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు ఎస్ ఐ దీకొండ రమేష్ నేతృత్వంలో జరిగిన కార్యక్రమాలలో గ్రామస్తులకు కీలక ట్రాఫిక్ నియమాలుపై అవగాహన కల్పించారు: ఈ సందర్భంగా ఎస్సై దీకొండ రమేష్ మాట్లాడుతూ, టూ-వీలర్లపై హెల్మెట్ తప్పనిసరి వాడటం (రైడర్, పిల్లర్ ఇద్దరికీ). కార్/లారీలలో సీట్ బెల్ట్ వాడటం. అధిక వేగం నివారణ (హైవేలపై 80-100 కి.మీ., గ్రామీణ రోడ్లపై 40-60 కి.మీ.). మద్యం సేవించి డ్రైవింగ్ నిషేధం (0.00% టాలరెన్స్). మొబైల్ ఫోన్ ఉపయోగం లేకుండా డ్రైవింగ్. సిగ్నల్స్, ఓవర్‌టేకింగ్, వాహనాల మధ్య సురక్షిత దూరం పాటించటం. డిఫెన్సివ్ డ్రైవింగ్ ద్వారా ప్రమాదాల నివారణ. గ్రామస్తులకు సురక్షిత రోడ్డు వాడకం, ప్రమాద నివారణకు వ్యక్తిగత బాధ్యత తీర్చిదిద్దేలా ప్రతిజ్ఞా చేయించారు. 'అరైవ్-అలైవ్' ఉద్యమంలో భాగంగా రోడ్డు మరణాలను 30% తగ్గించే లక్ష్యంతో ఓదెల మండల వ్యాప్తంగా ఇలాంటి కార్యక్రమాలు కొనసాగుతాయని చెప్పారు. ఈ కార్యక్రమాలలో సర్పంచ్ అంబాల సారమ్మ కొమురయ్య, గుంపుల సర్పంచ్ ఊరకొండ సమ్మక్క గూడెం సర్పంచ్ చిట్ల రమేష్ ,బయమ్మపల్లి సర్పంచ్ పడాల భాగ్యలక్ష్మి , కొలనూరు సర్పంచ్ పల్లె కనకయ్య ఉప సర్పంచ్లు వార్డు సభ్యులు అంబేడ్కర్ కమిటీ అధ్యక్షులు , సభ్యులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## మద్దికల్ లో ఘనంగా బిఆర్ అంబేద్కర్ 135 వ జయంతి.



**పోరు తెలంగాణ ప్రతినిధి మంచిర్యాల జిల్లా**: డా. బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా మద్దికల్ గ్రామంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు అత్మారి రాము మాట్లాడుతూ అంబేద్కర్ భారత రాజ్యాంగ రూపకర్తగా దేశానికి చేసిన సేవలు అపారమని కొనియాడారు. సమానత్వం, సామాజిక న్యాయం, హక్కుల పరిరక్షణ కోసం ఆయన చేసిన కృషి ప్రతి ఒక్కరికి ఆదర్శమని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, బహుజన నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## మాయాపూర్ గ్రామంలో రోడ్ సేఫ్టీ పై అవగాహన సదస్సు

హెల్మెట్ పంపిణీ చేసిన పలువురు వక్తలు



**పోరు తెలంగాణ ప్రతినిధి బాల్కొండ (భూమేశ్వర్):** నందిపేట్ మండలంలోని మయాపూర్ గ్రామంలో మంగళవారం రోడ్ సేఫ్టీ పై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. కమిషనర్ ఆఫ్ పోలీస్ సాయి చైతన్య సంకల్పంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో భాగంగా సామాజిక పద్ధతిగా గ్రామ ప్రజల భద్రత కోసం గ్రామానికి చెందిన శ్రీ సాయి కాలేజ్ ఆఫ్ హోటల్ మేనేజ్మెంట్, నిజామాబాద్ ప్రిన్సిపల్ కాశిరే సతీష్ తమ వంతు సహాయంగా హెల్మెట్ లక్కీ డ్రా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సై శ్యామ్ రాజ్, సర్పంచ్ జీవన్, ఉపసర్పంచ్ విష్ణు, వాడు సభ్యులు గంగాధర్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ అడుగుజాడల్లో నడవాలి..

బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి. వీరేందర్ గౌడ్.



**మహేశ్వరం, ఏప్రిల్ 14, పోరు తెలంగాణ న్యూస్ ప్రతినిధి:** అంబేద్కర్ అడుగుజాడలో ప్రతి ఒక్కరు నడవాలని బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి. వీరేందర్ గౌడ్ పేర్కొన్నారు. మంగళవారం అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా ఆయన మన్సాన్ పల్లి చౌరస్తాలో అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు మంత్రి ముత్యం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రపంచ దేశాలు హర్షించదగ్గ నాయకుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని చెప్పారు. అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన కోరారు. అంబేద్కర్ ఆలోచనలు ఎప్పటికీ మార్గదర్శకంగా ఉంటాయని చెప్పారు. అట్టడుగు వర్గాల అభ్యున్నతికి అంబేద్కర్ ఎంతో సేవ చేశాడని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ నాయకులు బసవ పాపయ్య గౌడ్, మిద్దె సుదర్శన్ రెడ్డి, గ్రామ సర్పంచ్ జగన్ మోహన్ రెడ్డి, బిజెపి మండల అధ్యక్షుడు టి. యాదీష్, మంత్రి బాలరాజ్, మంత్రి రాజేష్, మంత్రి అంజయ్య, జంగయ్య, విజయ్, అంబేద్కర్ సంఘం నాయకులు, గ్రామ పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సామాజిక సమానత్వం కొరకు అంబేద్కర్ కృషి మరువలేనిది.

కొత్తపల్లి సర్పంచ్ దుర్గం తిరుపతి.





**పోరు తెలంగాణ ప్రతినిధి మంచిర్యాల జిల్లా:** భీమారం మండలం కొత్తపల్లి గ్రామ పంచాయతీ లో భారతరత్న, భారత రాజ్యాంగ రూపకర్త,సామాజిక రాజకీయ వేత్త, స్త్రీ విముక్తి ప్రధాత,మానవతా దార్శనికుడు,వ్యక్తిత్వ నిర్మాణదక్షుడు, సామాజిక విప్లవ మార్గాన్ని నిర్దాశించిన భోధకుడు,యుగకర్త డా.బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి ఉత్సవాలను గ్రామ సర్పంచ్ దుర్గం తిరుపతి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. సామాజిక సమానత్వం కోసం అంబేద్కర్ చేసిన కృషి మరువలేనిదని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమం లో ఉప సర్పంచ్ దుర్గం జనార్దన్ , గ్రామ ప్రజలు,వార్డు సభ్యులు,యువకులు, అంబేద్కర్ వాదులు పాల్గొన్నారు.

## భీమారం బిజెపి పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి.



**పోరు తెలంగాణ ప్రతినిధి మంచిర్యాల జిల్లా:** భీమారం మండల కేంద్రంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 135 వ,జయంతి వేడుకలను బిజెపి పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భీమారం బీజేపి పార్టీ మండల అధ్యక్షుడు బొర్లకుంట శంకర్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శులు వేల్పుల రాజేశం యాదవ్, మాడెం శ్రీనివాస్, బీజేపి పార్టీ సీనియర్ నాయకులు నర్ర గౌతమ్ రెడ్డి, ఆవిడపు సురేష్,శక్తి కేంద్రం ఇంచార్జ్ కొమ్ము కుమార్ యాదవ్, బూత్ అధ్యక్షులు కామెర జనార్ధన్ , వేల్పుల సతీష్ లు పాల్గొన్నారు.

# విద్య ద్వారానే సామాజిక, ఆర్థిక సమానత్వం సాధ్యం.

జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

యువత అంబేద్కర్ ఆశయాలను ఆచరణలో పెట్టాలి

రాజ్యాంగం దేశ ప్రజల హక్కులు, బాధ్యతలకు బలమైన పునాది సమానత్వం, స్వేచ్ఛ, అంబేద్కర్ చూపిన మార్గం

జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ లో అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన కలెక్టర్





**పోరు తెలంగాణ,ఖమ్మం జిల్లా బ్యూరో నాగకృష్ణ. ఏప్రిల్ - 14**: భారత రాజ్యాంగ రూపకర్తగా, సామాజిక న్యాయం కోసం పోరాడిన మహానుభావుడిగా డా. బీఆర్ అంబేద్కర్ చిరస్థాయిగా నిలిచారని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. మంగళవారం జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవాలలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. స్థానిక అంబేద్కర్ సెంటర్ లో ఆయన విగ్రహానికి, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తో కలిసి జిల్లా కలెక్టర్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ, అంబేద్కర్ చూపించిన మార్గం సమానత్వం, విద్య, స్వాభిమానం అనే విలువలపై ఆధారపడి ఉందని, ప్రతి ఒక్కరూ ఆయన ఆశయాలను ఆచరణలో పెట్టి సమాజంలో వెనుకబడిన వర్గాల అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. విద్య ద్వారా మాత్రమే సామాజిక, ఆర్థిక పురోగతి సాధ్యమని, యువత అంబేద్కర్ బాటలో నడిచి ఉన్నత లక్ష్యాలను సాధించాలని కోరారు. ఆర్థిక అసమానతలను తొలగించాలంటే విద్య ద్వారానే సాధ్యమని మనందరం మన పిల్లలతో పాటు చదువుకోలేని వారికి చదువు విలువ తెలిపి చదివుకునేలా చేయాలని తెలిపారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ద్వారానే మహిళా రిజర్వేషన్లు, వెనుకబడిన వారికి రిజర్వేషన్లు కల్పించడం జరిగిందని అన్నారు. ప్రపంచ స్థాయిలోనే అంబేద్కర్ గొప్ప వ్యక్తి అని కొనియాడారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగ ఆర్టికల్స్ పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. రాజ్యాంగంలో పొందుపరిచిన ప్రతి ఆర్టికల్ దేశ ప్రజల హక్కులు, బాధ్యతలు, సామాజిక న్యాయం సమానత్వాన్ని పరిరక్షించేందుకు కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. అంబేద్కర్ దూరదృష్టి వల్లే భారతదేశం ఒక ప్రజాస్వామ్య, సమానత్వం ఆధారిత దేశంగా ఎదిగిందని కొనియాడారు. ఆయన చూపిన మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలని, రాజ్యాంగ విలువలను ఆచరణలో పెట్టాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. సమానత్వం, స్వేచ్ఛ, సౌభ్రాతృత్వం అనే మూల విలువలను రాజ్యాంగం ద్వారా దేశ ప్రజలకు అందించారని తెలిపారు. అణగారిన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని అన్నారు. యువత విద్యను సాధనంగా తీసుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. సామాజిక న్యాయం సాధించడంలో ప్రతి పౌరుడి పాత్ర కీలకమని తెలిపారు. రాజ్యాంగం ద్వారానే ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందరికీ చేరేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిసి సంక్షేమ అధికారిణి జి. జ్యోతి, ప్రజాప్రతినిధులు, కుల సంఘాల నాయకులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## వాడ వాడలా ఘనంగా డా.బాబాసాహెబ్ అంబేద్కర్ 135 వ జయంతి ఉత్సవాలు.

అంబేద్కర్ ఒక గొప్ప సామాజిక విప్లవకారుడు.

ఆర్థిక వేత్త మరియు నాయకుడు.



**పోరు తెలంగాణ న్యూస్ ప్రతినిధి శేర్లింగంపల్లి నియోజకవర్గం ఏప్రిల్ 14:** దేశంలో ప్రతి సామాన్యుడికి ఓటు హక్కు, సమాన గౌరవం దక్కాయంటే అది కేవలం అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వల్లే ఆయన జన్మించిన జన్మస్థలం-మౌ, శిక్షా భూమి-లండన్ వరకు 5 పంచాతిర్థాలు అభివృధి చేసి,అత్యున్నత పురస్కారం భారతరత్న ఇచ్చి,సామాజిక సమానత్వం చూపుతూ, అంత్యోదయ సిద్ధాంతం తో వెనకబడిన వర్గాల అభ్యున్నతి కృషి చేస్తుంది,ఆయనకు నిజమైన గౌరవాన్ని కల్పించింది, ఆయన ఆశయాలను కొనసాగిస్తుంది బీజేపీ మాత్రమే.బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జి రవికుమార్ యాదవ్. అణగారిన వర్గాల ఆశాజ్యోతి, నవ భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ భీమ్రావ్ అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా నియోజకవర్గ వ్యాప్తంగా నిర్వహించిన ఉత్సవాలలో భాగంగా లింగంపల్లి డివిజన్ మసీద్ బండ గ్రామం, రాజీవ్ గృహకల్ప , చందా నగర్ డివిజన్ గంగారం, మియాపూర్ డివిజన్ ఏం. ఏ నగర్, మక్తా మహబూబ్ పేట్, ఓంకార్ నగర్, హైదర్ నగర్ డివిజన్ హైదర్ నగర్ గ్రామం, ఆల్విన్ కాలనీ డివిజన్ మహంకాళి నగర్ ,కొండాపూర్ డివిజన్ ప్రేమ్ నగర్ ఏ బ్లాక్ కాలనీలలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనమైన నివాళులర్పించిన .బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జి రవికుమార్ యాదవ్, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం అంబేద్కర్ జయంతి ఉత్సవాలు ఘనంగా జరుపుకోవడం ఆయన చేసిన సేవలను గుర్తుచేసుకోవడం చాలా మంచి విషయమని, అంబేద్కర్ కేవలం ఒక నాయకుడు మాత్రమే కాదు, ఆయన ఒక గొప్ప సామాజిక విప్లవకారుడు, ఆర్థికవేత్త మరియు న్యాయవాది అని, వివక్షను ఎదుర్కొంటూ, అవమానాలను భరిస్తూ కూడా ఆయన చదువును ఆయుధంగా చేసుకున్న మహోన్నత వ్యక్తి అని కొనియాడారు,దేశంలో ప్రతి సామాన్యుడికి ఓటు హక్కు, సమాన గౌరవం దక్కాయంటే అది కేవలం అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వల్లేనని,అంబేద్కర్ భారత కార్మిక చట్టాల పితామహుడుని, కార్మికుల పనిగంటలు రోజుకు 12 - 14 గంటలుగా ఉన్న పని సమయాన్ని 8 గంటలకు తగ్గించారు. కనీస వేతనం చట్టం, ఉద్యోగుల భవిష్యత్తు నిధి, ప్రమాద పరిహార, కార్మిక సంక్షేమ నిధి పథకాలను ప్రవేశపెట్టారన్నారు, కార్మిక సంఘాల గుర్తింపు, సమ్మె చేసుకునే హక్కు ను చట్ట బద్ధం చేశారని, మహిళ సాధికారత, సమానత్వం కోసం రాజ్యాంగ పరంగా చట్టపరంగా విశేష కృషి చేశారన్నారు, హిందుకోడ్ బిల్ ద్వార మహిళలకు ఆస్తి హక్కు, విడాకుల హక్కు కల్పించారు. ప్రసూతి సెలవలు కల్పించారన్నారు, ?చాలా దశాబ్దాల పాటు అంబేద్కర్ పేరును కొన్ని పార్టీలు కేవలం ఓట్ల కోసం వాడుకున్నాయని, అంబేద్కర్ ని వొడగొట్టి.ఆయనను అవమానించిన చరిత్ర కాంగ్రెస్ పార్టీదని, కానీ ఆయనకు నిజమైన గౌరవం కల్పించింది,ఆయన ఆశయాలను నిజం చేస్తుంది మాత్రం మన ప్రధాని నరేంద్ర మోదీ , భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం మాత్రమేనని, ఆయన జన్మించిన జన్మస్థలం-మౌ, శిక్షా భూమి-లండన్, దీక్షా భూమి-నాగ్‌పూర్, మహా పరినిర్వాణ స్థలం-ఢిల్లీ, చైత్య భూమి-ముంబై) పంచతీర్థాలు గా తీర్చిదిద్దింది, అభివృధి చేసింది బీజేపీ ప్రభుత్వమేనని,అంబేద్కర్ మరణించిన ఎన్నో ఏళ్ల తర్వాత, బిజెపి మద్దతు ఉన్న ప్రభుత్వ హయాం లోనే ఆయనకు భారతరత్న దక్కిందని గుర్తుచేసుకోవాలన్నారు, ?సబ్ కా సాత్ - సబ్ కా వికాస్ తో దళితులు, వెనుకబడిన వర్గాల ఆర్థిక ఎదుగుదలకు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని, సామాజిక న్యాయం - అంత్యోదయ సంకల్పం ?బీజేపీ సిద్ధాంతమని, అంబేద్కర్ కలలుగన్న సామాజిక సమానత్వం కోసం బీజేపీ ప్రభుత్వం నిరంతరం శ్రమిస్తోందని,?ముద్ర మరియు స్టాండప్ ఇండియా లతో ఎస్సీ, ఎస్టీ సోదరులు కేవలం ఉద్యోగాల కోసం వెతకడం కాకుండా, ఉద్యోగాలను ఇచ్చే స్థాయికి ఎదగాలని కోట్లాది రూపాయల రుణాలు అందిస్తున్నారని, ?ఉజ్వల, ఆవాస్ యోజన లతో పేద దళిత వాడల్లో గ్యాస్ కనెక్షన్లు, పక్కా ఇళ్లు నిర్మించి మహిళల గౌరవాన్ని పెంచారన్నారు, అంబేద్కర్ ఇచ్చిన ఓటు హక్కు వల్లే ఈరోజు ఒక సామాన్య టీ అమ్మే వ్యక్తి ప్రధాని కాగలిగారు, ఒక గిరిజన మహిళ రాష్ట్రపతి కాగలిగారన్నారు, అంబేద్కర్ మనకు నేర్పిన సూత్రం ఒక్కటే శిక్షించు, సంఘటించు, పోరాడు, అంటే జ్ఞానాన్ని సంపాదించు, ఐకమత్యంగా ఉండు, అన్యాయంపై పోరాడు అని, ఆయన చూపిన మార్గంలో నడుస్తూ, కుల మత రహిత సమాజాన్ని నిర్మించి, భారతదేశాన్ని విశ్వగురువు గా నిలబెట్టడానికి మనమందరం కంకణం కట్టుకుందామని పిలుపునిచ్చారు,ఈ కార్యక్రమాలలో ఆయా కాలనీల అంబేద్కర్ అసోసియేషన్ నాయకులు, సభ్యులు, రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, డివిజన్ నాయకులు, వివిధ మోర్చల నాయకులు, కార్యకర్తలు అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి ఉత్సవాలు..



**కామారెడ్డి- ఏప్రిల్ 14 పోరు తెలంగాణ న్యూస్ :** ఈరోజు బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో కామారెడ్డి జిల్లా కేంద్రంలో గల 135 వ జయంతి పురస్కరించుకొని అంబేద్కర్ విగ్రహానికి గా పూలమాల వేసి ఆ మహనీయుని జయంతిని పురస్కరించుకొని బహుజన్ సమాజ్ పార్టీ కామారెడ్డి జిల్లా అధ్యక్షులు మాలోత్ హరిలాల్ నాయక్ మాట్లాడుతూ డాక్టర్ అంబేద్కర్ గారు ఒక సామాజికవేత్త, తత్వవేత్త, ఆర్థికవేత్త, రాజకీయవేత్త, భారత రాజ్యాంగ నిర్మాత, భారతదేశంలో అత్యంత అవార్డు భారతరత్న పొందిన మహనీయులు, ఇంగ్లాండ్ లోరెండవ రౌండ్ టేబుల్ సమావేశంలో గాంధీ, నెహ్రూ, సర్దార్ పటేల్ , లతో కొట్లాడి 21 సంవత్సరాలు నిండిన ప్రతి మానవాళి అందరికీ సమానంగా ఓటు హక్కును తెచ్చిన మహానుభావులు, అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వంలో న్యాయశాఖ మంత్రిగా పనిచేస్తున్నప్పుడు అన్ని వర్గాల మహిళలకు కోసం హిందూకోడు బిల్లును నెహ్రూ ప్రభుత్వం ప్రవేశపెట్టలేదని తన న్యాయశాఖ మంత్రిని రాజీనామా చేసిన మహానుభావులు, మహర్ చెరువు నీళ్లు తాగడానికి మనువాదులపై పోరాటం చేసిన నాయకులు,డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆగస్టు 15వ తేదీన ఇండిపెండెంట్ లేబర్ పార్టీ స్థాపిస్తూ టైమ్స్ ఆఫ్ ఇండియా వార్తాపత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో నిమ్న జాతుల కోసం ఒక గొప్ప సందేశం ఇచ్చారు.... "లితమ అభ్యున్నతి కోసం అణగారిన వర్గాలు ప్రత్యక్షంగా గాని పరోక్షంగా గాని రాజకీయాల్లో పాల్గొనకపోతే ప్రభుత్వ విధానాలు వారికి అనుకూలంగా ఉండజాలవు. ఎవరో వస్తారని తమను ఉద్ధరిస్తారని ఎదురు చూడడం దగా పడిన వర్గాలకు ఆత్మహత్య లాంటిది. రాజకీయ ప్రవేశం నిమ్న వర్గాల అభివృద్ధికి అత్యంత ఆవశ్యకం. ఉన్నత కులాల అవసరాలు నిమ్నజాతుల అవసరాలు పరస్పరం ఒకటి కావు. కాబట్టి మీరు స్వతంత్రంగా పోటీ చేయాలి. "పొలిటికల్ పవర్ ఇస్ మాస్టర్ కీ విచ్ వీ కెన్ ఓపెన్ ఈచ్ అండ్ ఎవరీ లాక్" నేటి నుండి అణగారిన వర్గాలు వారి శక్తి యుక్తుల్ని రాజ్యాధికార శక్తి కోసం, విద్య వైజ్ఞానిక పనుల కోసం మాత్రమే వినియోగించాలి. మరొక సందర్భంలో అంటే 1944 సెప్టెంబర్ 28వ తేదీన ఆంధ్ర ప్రదేశ్ లోని రాజమండ్రి సమావేశంలో బాబాసాహెబ్ అంబేద్కర్ ఈ విధంగా దళిత జాతికి ఉపదేశం ఇచ్చారు "ఈ దేశ భవిష్యత్తు నిర్మాతలం మనమే, మనలో సోదర భావం ఎలా పెంపొందించుకోగలం అనే అంశమే ప్రధానమైనది. మన అంతర్గత వ్యవహారాలను చక్కదిద్దుకొని మన తగాదాలు ప్రక్కన పెట్టి రాజ్యాధికారం సాధించడం కోసం ప్రయత్నం చేయాలి. అంబేద్కర్ కలలుగన్న రాజ్యాన్ని భారతదేశంలో బహుజన్ సమాజ్ పార్టీ మాత్రమే చేయగలుగుతుంది. భారత రాజ్యాంగమే మాన్ఫెస్టోగా కలిగిన ఏకైక పార్టీ బహుజన్ సమాజ్ పార్టీ, భారత రాజ్యాంగాన్ని పూర్తిగా అమలు సుజాత తప్పకుండా చేయగలిగే పార్టీ బహుజన్ సమాజ్ పార్టీ మాత్రమే, బహుజనులందరు, మేధావి వర్గం, విద్యార్థులు, అందరూ గమనించాలి మరియు ఆలోచించాలి ఎవరు మహనీయుల ఆశయాలను నెరవేర్చడానికి పనిచేస్తున్నారు, మహనీయుల ఆశయాలకు రాజ్యాధికారం తీసుకురావడానికి పనిచేసి ప్రోత్సహించి చైతన్యం చేసి రాజ్యాధికారం తీసుకోవడానికి మనమందరం కృషి చేద్దాం. అందరికీ నా హృదయపూర్వక జై భీమ్ లు ఇందులో పార్లమెంటరీ ఇంచార్జ్ కుక్కకొండ రాజేందర్ మరియు దుంపల సురేష్, హరి భూషణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇటు క్రీడారంగంలో అటు చదువులో ప్రతిభను లికనుపరిస్తున్న టి శ్రావ్య. అభినందనలు తెలిపి సన్మానించిన గ్రామ సర్పంచి మరియు పాలక వర్గ సభ్యులు అంబేద్కర్ యువజన సంఘం నాయకులు..

**పాల్వంచ- ఏప్రిల్ 14( పోరు తెలంగాణ న్యూస్ :** కామారెడ్డి జిల్లా పాల్వంచ మండలం ఫరీద్‌పేట్ గ్రామానికి చెందిన ప్రతిభావంతురాలు తగిరంచ శ్రావ్య క్రీడా రంగంలోనే కాకుండా విద్యా రంగంలో కూడా అద్భుత ప్రతిభ కనబరుస్తూలి అందరికీ ఆదర్శంగా నిలుస్తోంది. ఒక వైపు హాకీ స్టిక్ పట్టుకుని మైదానంలో అహర్నిశలు శ్రమిస్తూ, మరోవైపు చదువులోనూ అద్భుత ఫలితాలు సాధించడం ఆమె ప్రత్యేకత. ఇటీవల జరిగిన ఇంటర్ పరీక్షల్లో 658 మార్కులతో ఉత్తీర్ణత సాధించి తన ప్రతిభను మరోసారి నిరూపించుకున్న శ్రావ్య, క్రీడలు మరియు విద్య రెండింటినీ సమానంగా సమన్వయం చేస్తూ ముందుకు సాగుతోంది. గ్రామం, జిల్లా స్థాయిలోనే కాకుండా రాష్ట్ర స్థాయిలో కూడా ఆమె ప్రతిభ ప్రశంసలు అందుకుంటోంది. ఇదే సందర్భంలో, ఉమ్మడి నిజామాబాద్ జిల్లా హాకీ జట్టుకు తగిరంచ సంతోష్ రెడ్డి కోచ్ మరియు మేనేజర్‌గా సమర్థంగా వ్యవహరించి జట్టును విజయవంతంగా నడిపించారు. ఆయన మార్గదర్శకత్వంలో జట్టు అద్భుత ప్రదర్శన కనబరచి, ఈ టోర్నీలో సిల్వర్ మెడల్ సాధించి రెండవ స్థానాన్ని కైవసం చేసుకోవడం గర్వకారణం. ఈ విజయాల పరంపరలోనే, శ్రావ్య తన అసాధారణ ప్రతిభతో నేషనల్ జూనియర్ హాకీ జట్టుకు ఎంపిక కావడం విశేషం. గ్రామ స్థాయి నుండి జాతీయ స్థాయికి ఎదగడం ఆమె కష్టపడే తత్వం, పట్టుదల, క్రీడల పట్ల ఉన్న అంకితభావానికి నిదర్శనం. శ్రావ్య సాధించిన ఈ విజయంతో ఫరీద్‌పేట్ గ్రామం మాత్రమే కాదు, మొత్తం ఉమ్మడి నిజామాబాద్ జిల్లా గర్వపడేలా చేసింది. శ్రావ్య నేషనల్ స్థాయిలో కూడా మెరుగైన ప్రతిభ కనబరచి పుట్టిన గ్రామానికి,రాష్ట్రానికి, దేశానికి కీర్తి తీసుకురావాలని ఆశిస్తున్నామని గ్రామస్థులు, క్రీడాభిమానులు అభిప్రాయపడుతున్నారు. ఈ సందర్భంగా శ్రావ్యకు, నిజామాబాద్ హాకీ ఉమెన్స్ జట్టును ఫైనల్స్ చేరడానికి శ్రమించిన కోచ్ సంతోష్ రెడ్డి ఫరీద్ పేట్ ఊరు ఖ్యాతిని రాష్ట్ర స్థాయి లో నిలిపిన సంతోష్(పవన్ )రెడ్డికి మరియు మొత్తం జట్టుకు హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తూ, ఆమె భవిష్యత్తు మరింత విజయవంతంగా ఉండాలని కోరుకుంటున్నారు. నిరంతరం ప్రయత్న మున్నదా నిరాశకే నిరాశ పుట్టదా!!



## డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహని ఆవిష్కరణ చేసిన వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్




**పోరు తెలంగాణ జూలూరుపాడు ప్రతినిధి సురేష్:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండల కేంద్రంలోని చంద్రుగొండ క్రాస్ రోడ్డు వద్ద అంబేద్కర్ గారి జయంతి సందర్భంగా నూతన విగ్రహాని వైరా శాసనసభ్యులు మాలోతు రాందాస్ నాయక్ ఆవిష్కరించారు అనంతరం ఆయన మాట్లాడుతూ సమాజంలోని అణగారిన వర్గాల హక్కుల కోసం అహర్నిశలు పోరాడిన మహానుభావుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని ఆయన చూపించిన సమానత్వ మార్గం,సామాజిక న్యాయం సిద్ధాంతాలు ఈ దేశానికి మార్గదర్శకాలు.భారత రాజ్యాంగ నిర్మాతగా ఆయన చేసిన సేవలు అపారమైనవి.అంబేద్కర్ గారి ఆశయాలను ఆచరణలో పెట్టి,సమాజంలో ఉన్న అసమానతలను తొలగించి, అందరికీ సమాన అవకాశాలు కల్పించే దిశగా అందరూ కలిసి ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ అభిమానులు,నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కిసాన్ నగర్ గ్రామ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు



**పోరు తెలంగాణ ప్రతినిధి బాల్కొండ (భూమేశ్వర్):** కిసాన్ నగర్ గ్రామ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో రాజ్యాంగ నిర్మాత డా:బి ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం అర్పించారు.ఈ కార్యక్రమంలో బాల్కొండ మండల కాంగ్రెస్ అధ్యక్షులు గున్నాల వెంకటేష్ గౌడ్,డి సి సి ఉపాధ్యక్షులు చాట్ల నరేష్, కిసాన్ నగర్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కనికరపు గంగాధర్, డిసిసి డెలికేట్ తమ్మే కపిల్ కుమార్, మరియు గ్రామ సీనియర్ నాయకులు చిలివేరి లక్ష్మీనారాయణ, పెనుగొండ హనుమంతు, పాల గంగాధర్,ఆడెపు రవీందర్,అల్లే ప్రసాద్, మజర్,రాజు,నాగపురం శ్రీనివాస్ మరియు మండల ఉపాధ్యక్షులు జక్క రాజలింగం తదితరులు పాల్గొన్నారు.

## బాల్కొండ పట్టణం కేంద్రంలో అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**పోరు తెలంగాణ ప్రతినిధి బాల్కొండ (భూమేశ్వర్)** బాల్కొండ మండల కేంద్రంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135 జయంతి సందర్భంగా బాల్కొండ మండల అధ్యక్షులు గున్నాల వెంకటేష్ గౌడ్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయన చేసిన సేవలు చాలా చిరస్మరనీయమని కొనియాడారు.ఈ కార్యక్రమంలో బాల్కొండ పట్టణ అధ్యక్షులు సంజీవ్ గౌడ్, డి సి సి ఉపాధ్యక్షులు చాట్ల నరేష్, జనరల్ సెక్రెటరీ యూనిస్, ఎస్సీ జనరల్ సెక్రెటరీ శ్రీనివాస్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఇమ్రాన్ ఖాన్, వార్డు సభ్యులు దయాకర్, నవీన్, కాంగ్రెస్ నాయకులు కుందారపు శ్రీనివాస్, మజారుద్దీన్, హరికృష్ణ, డి సాయన్న, రియాజుద్దీన్,బోదేపల్లి రాజకుమార్, దివాన్ వెంకటేష్ ,కపిల్, మెట్టు అశోక్, మేక సతీష్, విద్యాసాగర్, చిట్టి గౌడ్, గంగ ప్రసాద్, అంబేద్కర్ యువజన సంఘ సభ్యులు, వివిధ గ్రామాల కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## బాల్కొండ శాంభవి హై స్కూల్ విద్యార్థుల ప్రభంజనం




**పోరు తెలంగాణ ప్రతినిధి బాల్కొండ (భూమేశ్వర్)** ఈ అభ్యాస అకాడమీ 12 వ వార్షికోత్సవ సందర్భంగా మంగళవారం భారతీయ విద్యా భవన్ ఆడిటోరియం హైదరాబాద్ నిర్వహించిన ఒలంపియాడ్ మరియు ఐ ఐ టి అవార్డ్ ఫంక్షన్ లో శాంభవి హై స్కూల్ బాల్కొండ మొదటి మూడు స్టేట్ ర్యాంకుల విద్యార్థులను సభకు అధ్యక్షత వహించిన ప్రముఖుల చేత మెమెంటోస్ లను మరియు పాఠశాల చైర్మన్ మధుసూదన్ రాజు బొట్ల, కరస్పాండెంట్ రవీన్ ప్రసాద్, బొట్ల మరియు మంజుల బొట్ల,లను సత్కరించడం జరిగినది. మొదట స్టేట్ ర్యాంక్ సాధించిన విద్యార్థులు జే. వర్షిని 9 వ తరగతి (ఆర్ ఎం ఎం) రామన్ మ్యాస్ మహోత్సవం, అదేవిధంగా యు వెన్నెల 5 వ తరగతి టీ ఈ ఏ టీ లో మరియు బి. తన్వి 5 వ తరగతి కే ఎస్ ఎ టి స్టేట్ ఫస్ట్ రావడం జరిగింది. స్టేట్ సెకండ్ ర్యాంక్ సాధించిన నూజత్ 9 వ తరగతి(ఆర్ ఎస్ ఎం) రామన్ సైన్స్ మహోత్సవ్ లో సాధించారు, అదేవిధంగా బీ వి వి ఎస్ లో స్టేట్ 3 వ ర్యాంక్ సాధించిన మా విద్యార్థులు సీ హెచ్ వివేక్ సాయి 9 వ తరగతి మరియు ఇ నందిత 5 వ తరగతి సాధించడం జరిగింది.

## ప్రమాద రహిత సమాజం కోసం పౌరులందరూ ఏకం కావాలి..

### మానవహారంగా ఏర్పడి రోడ్డు భద్రత నియమాలను పాటిస్తామని ప్రతిజ్ఞ చేస్తూ ప్రజల్లో చైతన్యం నింపిన ఉప ముఖ్యమంత్రి





**పోరు తెలంగాణ, ఖమ్మం జిల్లా బ్యూరో నాగకృష్ణ, ఏప్రిల్ 14:-** ప్రమాద రహిత సమాజం కోసం పౌరులందరూ ఏకం కావాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ మల్లు భట్టి విక్రమార్క గారు పిలుపునిచ్చారు. మంగళవారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారి జయంతిని పురస్కరించుకొని ఉప ముఖ్యమంత్రి శ్రీ మల్లు భట్టి విక్రమార్క గారు,టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ గారు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, పోలీస్ కమిషనర్ సునీల్ దత్,నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య, డియఫ్ వో సిర్దార్ విక్రమ్ సింగ్, నగర మేయర్ పునకొల్లు నీరజ ఖమ్మం నగరంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా, రోడ్డు ప్రమాదాలను తగ్గించడం మరియు వాహనదారులలో ట్రాఫిక్ నియమాలపై అవగాహన పెంచడం లక్ష్యంతో నిర్వహిస్తున్న అరైవ్ ఆలైవ్ కార్యక్రమంలో భాగంగా రోడ్డు భద్రత మానవహారంగా ఏర్పడి రహదారి నియమాలను పాటిస్తామని ప్రతిజ్ఞ చేస్తూ ప్రజల్లో చైతన్యం నింపారు. విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థలు, వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు, పోలీసులు ప్రజా ప్రతినిధులు నాయకులు వివిధ వర్గాల ప్రజలు సంయుక్తంగా వేగ నియంత్రణ వంటి నిబంధనలను పాటిస్తూ, సురక్షిత ప్రయాణం, హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించడం ప్రాణరక్షణకు కీలకమని, మద్యం సేవించి వాహనం నడపడం, అతివేగం ప్రాణాంతకమని అధికారులు అవగాహన కల్పించారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ బాధితుడికి ఆర్థిక సహాయం



**పోరు తెలంగాణ:(చాట్ల జితేంద్ర, వేల్పూర్):** వేల్పూర్ మండలంలో అమీనాపూర్ గ్రామంలో డా. అంబేద్కర్ 135 జయంతి వేడుకలు మాల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన కొండ చిన్న గంగాధర్ ఇటీవలన రోడ్డు ప్రమాదంలో తలకు తీవ్ర గాయాలై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా భీంగల్ గ్రామానికి చెందిన మెడికల్ ఆఫీసర్ పర్స లింబాద్రి బాధిత కుటుంబానికి హాస్పిటల్ చికిత్స నిమిత్తం 10వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు.ఈ సందర్భంగా బాధిత కుటుంబాలు పర్స లింబాద్రికి కృతజ్ఞతలు తెలిపారు.

## బాబా సాహెబ్ స్ఫూర్తితో రాజ్యాంగ రక్షణకు కృషి

### అంబేద్కర్ యువజన సంఘం పట్టణ అధ్యక్షులు తొగరు రాజు

### పట్టణంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



**పోరు తెలంగాణ ప్రతినిధి,లక్షెట్టిపేట, ఏప్రిల్ 14:** భారత రత్న, రాజ్యాంగ నిర్మాత, నూతన భారత నిర్మాత డా. బాబా సాహెబ్ స్ఫూర్తితో రాజ్యాంగం రక్షణకు, హక్కుల సాధనకై నిరంతరం పోరాడుతామని అంబేద్కర్ యువజన సంఘం పట్టణ అధ్యక్షులు తొగరు రాజు పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలో డా. బాబా సాహెబ్ అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలు పంచశీల జెండా ఎగురావేసిన అనంతరం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. లక్షెట్టిపేట మున్సిపల్ చైర్పర్సన్ ఎస్సీ కావడం అంబేద్కర్ రాసిన రాజ్యాంగంలో కల్పించిన హక్కుల్లో భాగంగా ఎస్సీలకు రిజర్వ్ చేశారన్నారు. ఎవరో మనకు బిక్షగా పెట్టలేదని, వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. బహుజనులంతా ఐక్యంగా ఉండి, తమ జాతులకు అన్యాయం జరిగితే పోరాడి న్యాయం చేసేలా తయారు కావాలన్నారు. విద్య, ఉపాధి అవకాశాలు అందిపుచుకుని ఆర్థికంగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ దొంత అంజలి నర్సయ్య, పట్టణ ప్రధాన కార్యదర్శి అల్లంపెల్లి రమేష్, మండల ఉపాధ్యక్షులు భైరం లింగన్న, కార్యదర్శి అడ్లూరి శివ కుమార్, సీనియర్ నాయకులు తొగరు కాంతయ్య, గోల్కొండ సత్తయ్య, తొగరు గంగారాం, వార్డు కౌన్సిలర్లు పెట్టం తిరుపతి, సిద్ధార్థ, కో ఆప్షన్ నెంబర్ నక్క జాకబ్, తోగరు ప్రసాద్, కండె మొగిలి, గంధం సందీప్, పెండం అశోక్, తోగరు సుమన్, మొగిలి, రాకేష్, దేవయ్య, ఆసాది సాయి, చేన్న ప్రదీప్, నిమ్మ రత్నాకర్, పెట్టం శ్రీనివాస్, మల్యాల శివ, కోలా పురుషోత్తం, మెట్పల్లి సత్యం, దుంపటి కుమారస్వామి, ఎనగందుల లక్ష్మణ్, కట్ల సతీష్,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి.



**పోరు తెలంగాణ న్యూస్ ప్రతినిధి యువ కిషోర్ పటాన్చెరు నియోజకవర్గం ఏప్రిల్ 14:** భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డా. బాబా సాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి పురస్కరించుకుని ఈరోజు ఉదయం రామచంద్రాపురం మెయిన్ రోడ్ వద్ద వున్న అంబేద్కర్ విగ్రహం వద్ద మరియు భారతీనగర్ డివిజన్లోని మ్యాక్ సొసైటీ జు×× రోడ్ మరియు మ్యాక్ సొసైటీ కాలనీలో



మరియు రామచంద్రపురం లోని అంబేద్కర్ సంఘాల ఆధ్వరంలో ఏర్పాటు చేసిన జయంతి వేడుకలో బిఆర్ఎస్ పార్టీ పటాన్చెరువు వర్గం ఇంచార్జ్ ఆదర్శ్ రెడ్డి పాల్గొని డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. భారతి నగర్ డివిజన్ ఎక్స్ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సామాజికన్యాయం,సమానత్వం,స్వేచ్ఛ అనే విలువల కోసం జీవితాంతం పోరాడిన మహనీయుడు డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ అని అన్నారు సమాజంలో అందరికీ సమాన న్యాయం అందించిన మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు నేటి యువత అందరూ అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రామచంద్రాపురం మాజీ కార్పొరేటర్ తొంట అంజయ్య యాదవ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు శ్రీకాంత్ రెడ్డి,కావాలి శ్రీ రాములు,బీకు యాదయ్య,పెద్ద రాజు,అప్పల భాస్కర్, రాములు యాదవ్,సుంకు స్వామి ,గడం మల్లేష్,డప్పు యాదయ్య పుర ప్రముఖులు స్థానిక నాయకులు,యువకులు పెద్ద సంఖ్యలో హాజరై అంబేద్కర్ కి ఘన నివాళులు అర్పించారు.

## పనికరలో చలివేంద్రం ప్రారంభం

### ప్రజల దాహార్తి తీర్చే సదుద్దేశంతో




**పోరు తెలంగాణ నెక్కొండ ఏప్రిల్ 14:** ఈరోజు వేసవి తీవ్రత రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో గ్రామ ప్రజల దాహార్తిని తీర్చే ఉద్దేశంతో పనికర గ్రామ బస్టాండ్ ప్రాంతంలో చలివేంద్రాన్ని గౌరవ సర్పంచ్ కోల లక్ష్మణ్ ప్రారంభించారు. ప్రయాణికులు, కూలీలు, సాధారణ ప్రజలకు తాగునీరు అందుబాటులో ఉండేలా ఏర్పాటు చేసిన ఈ చలివేంద్రం స్థానికంగా ప్రశంసలు అందుకుంటోంది. ఈ సందర్భంగా సర్పంచ్ లక్ష్మణ్ మాట్లాడుతూ... "ఎండాకాలంలో ప్రతి ఒక్కరికీ తాగునీరు అందుబాటులో ఉండటం అత్యవసరం. గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ చలివేంద్రం ద్వారా ప్రజలకు కొంత ఉపశమనం కలుగుతుందని ఆశిస్తున్నాం" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్, కొత్త రవీందర్ రెడ్డి, బండారు నిర్మల, ఫైండ్ల రాములు, మెండే అనిత, సింగం రాజు, బండారు ప్రేమలత, పంచాయతీ కార్యదర్శి నరేష్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు. ఇతర గ్రామాలకు ఆదర్శం వేసవి కాలంలో ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపట్టడం సమాజ పట్ల బాధ్యతను తెలియజేస్తుంది. ప్రజాప్రతినిధులు తమ గ్రామాల్లో కూడా ఇలాంటి చలివేంద్రాలు ఏర్పాటు చేసి ప్రజల అవసరాలను తీర్చాలని స్థానికులు కోరుతున్నారు. పనికరలో ప్రారంభమైన ఈ కార్యక్రమం ఇతర గ్రామాలకు ఆదర్శంగా నిలుస్తుందని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

## మిట్టపల్లి, కాంకుర్ గ్రామ పంచాయతీలను సందర్శించిన ఎంపీ ఓ.





**పోరు తెలంగాణ ప్రతినిధి మంచిర్యాల జిల్లా:** జైపూర్ మండల పంచాయతీ అధికారి శ్రీపతి బాపురావు జైపూర్ మండలంలోని మిట్టపల్లి మరియు కాంకూరు గ్రామ పంచాయతీలను సందర్శించారు. సందర్శనలో భాగంగా: కమిషనర్, పంచాయతీ రాజ్ శాఖ ఆదేశాల మేరకు మరియు జిల్లా పంచాయతీ అధికారి మార్గదర్శకత్వంలో 15వ ఫైనాన్స్‌కు సంబంధించిన వ్యయాలు మరియు వాటికి సంబంధించిన బిల్లులను పరిశీలించారు. గ్రామ పంచాయతీలలో పారిశుధ్య కార్యక్రమాలను సక్రమంగా నిర్వహించి, ఎక్కడ కూడా ప్లాస్టిక్ వ్యర్థాలు లేకుండా చూడాలని సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను అతి త్వరగా పూర్తి చేయుటకు లబ్దిదారులకు అవగాహన కల్పించాలని సూచించారు. మిట్టపల్లి మరియు కాంకూరు గ్రామ పంచాయతీలలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవాలలో పాల్గొన్నారు. ఇట్టి సందర్శనలో మిట్టపల్లి గ్రామ సర్పంచ్ కామెర మనోహర్ , కాంకూరు గ్రామ సర్పంచ్ కొయ్యాడ సాగరిక మరియు పంచాయతీ కార్యదర్శులు సాయికిరణ్, సురేందర్ పాల్గొన్నారు.

## రైల్వే అండర్ బ్రిడ్జి రద్దు చేయాలని ఎంపీ కి వినతి

### హరిపురం సర్పంచ్ విజయ నాగరాజు యాదవ్



**పోరు తెలంగాణ ఓదెల ప్రతినిధి రవీంద్ర చారి:** పెద్దపెల్లి జిల్లా ఓదెల మండలం హరిపురం గ్రామంలోని రైల్వే అండర్ గ్రౌండ్ బ్రిడ్జ్ రద్దు చేయాలని పెద్దపల్లి పార్లమెంటు సభ్యులు గడ్డం వంశీ క్రిష్ణ కి వినతి పత్రము అందజేసిన సర్పంచ్ ఈ సందర్భంగా హరిపురం గ్రామ సర్పంచ్ విజయ నాగరాజు యాదవ్ ప్రస్తుత అండర్‌గ్రౌండ్ బ్రిడ్జి నిర్మాణాన్ని నిలిపివేయాలని అధికారులకు వినతి పత్రం లో కోరినారు గ్రామ ప్రజలకు ఎదురయ్యే ఇబ్బందులు, ముఖ్యంగా వర్షాకాలంలో నీరు నిల్వ సమస్యలు , రాకపోకలలో కలిగే అంతరాయాలను వివరించి, ప్రత్యామ్నాయంగా ఫ్లైఓవర్ నిర్మాణాన్ని పరిశీలించాలని కోరారు. అదేవిధంగా గ్రామానికి ఎంపీ లాడ్స్ నిధుల ద్వారా సిసి రోడ్స్ 20 లక్షలు రూపాయలు కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మాటూరి మహేందర్, తుమ్మల లక్ష్మయ్య ,తుమ్మల చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు

## అంబేద్కర్ ఆశయ సాధన కోసం కృషి చేయాలి..

### నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే కేఎల్ఆర్.



**మహేశ్వరం, ఏప్రిల్ 14, పోరు తెలంగాణ న్యూస్ ప్రతినిధి:** అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు నడవాలని నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి తెలిపారు. మంగళవారం అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా మన్సాన్ పల్లి చౌరస్తాలో అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు మంత్రి ముత్యం, మంత్రి బాల్ రాజ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని కె ఎల్ ఆర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రపంచ దేశాలు హర్షించదగ్గ నాయకుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని చెప్పారు. అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన కోరారు. అట్టడుగు వర్గాల అభ్యున్నతికి అంబేద్కర్ ఎంతో సేవ చేశాడని ఆయన గుర్తు చేశారు. స్త్రీల హక్కుల కోసం అలుపెరుగని పోరాటం చేసిన గొప్ప మేధావి అని తెలిపారు. అంబేద్కర్ రాజ్యాంగం ఈ దేశానికి శ్రీరామరక్ష అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జాతీయ నాయకులు బసవ పాపయ్య గౌడ్, మిద్దె సుదర్శన్ రెడ్డి, గ్రామ సర్పంచ్ జగన్ మోహన్ రెడ్డి, బిజెపి మండల అధ్యక్షుడు టి. యాదీష్, మంత్రి రాజేష్, మంత్రి అంజయ్య, జంగయ్య, విజయ్, వట్టెల మల్లేష్ యాదవ్, వర్కల యాదగిరి గౌడ్ అంబేద్కర్ సంఘం నాయకులు, గ్రామ పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగ రూపకర్త బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి.




**పోరు తెలంగాణ న్యూస్ ప్రతినిధి యువకిశోర్ పటాన్చెరు నియోజకవర్గం ఏప్రిల్ 14:** బీఎస్పీడాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా స్థానిక శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తో కలిసి ఘనంగా నివాళులు అర్పించిన బీఆర్ఎస్ నాయకులు మాద్రి పృథ్వీరాజ్. భారత రాజ్యాంగ రూపకర్త, సామాజిక సమానత్వం మరియు న్యాయ స్థాపనకు అంకితభావంతో కృషి చేసిన మహనీయుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ సేవలు దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచాయని మాద్రి పృథ్వీరాజ్ తెలిపారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా పటాన్‌చెరు పట్టణంలోని అంబేద్కర్ కాంస్య విగ్రహానికి మాద్రి పృథ్వీరాజ్ పూలమాల సమర్పించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పృథ్వీరాజ్ మాట్లాడుతూ, సమాజంలోని అణగారిన వర్గాలకు హక్కులు కల్పించి సమాన న్యాయం సాధించడంలో డాక్టర్ అంబేద్కర్ కీలక పాత్ర పోషించారని కొనియాడారు. ఆయన ఆలోచనలు సమాజ అభ్యున్నతికి మార్గదర్శకంగా నిలుస్తాయని పేర్కొన్నారు.అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టి సమాజంలో సమానత్వాన్ని నెలకొల్పేందుకు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సపనదేవ్ , గూడెం మధు , రుద్రారం శంకర్ , బీఎస్పీ శంకర్, కోమరగూడెం వెంకటేష్ , కృష్ణ , విజయ్ కుమార్ , ఆఫజల్ , బి ఎస్ పి శంకర్ , శ్రీరాములు , బైండ్ల కుమార్ , గోపాల్ , బొడు విజయ్ , రాజు , స్థానిక నాయకులు, పట్టణ ప్రముఖులు, అంబేద్కర్ యువజన సేవ సమితి సభ్యులు, మహిళలు మరియు ఎంజీఆర్ యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అణగారిన వర్గాల ఆశా జ్యోతి అంబేద్కర్.

### బి ఆర్ ఎస్ మండల అధ్యక్షుడు కలగూర రాజ కుమార్.



**పోరు తెలంగాణ ప్రతినిధి మంచిర్యాల జిల్లా:** సమ సమాజ స్వప్నికుడు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ భీమారావు రాంజీ అంబెద్కర్ 135వ జయంతి సందర్భంగా భీమారం మండల కేంద్రం లో దళిత నాయకులు, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు , అంబెద్కర్ విగ్రహ చైర్మన్ కలగూర రాజకుమార్ ఆధ్వర్యంలో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో వివిధ పార్టీల నాయకులు, దళిత సంఘాల నాయకులు కుల సంఘాల నాయకులు మండల ప్రజలు యువత పాల్గొనడం జరిగింది ఈ సందర్భంగా కలగూర రాజకుమార్ మాట్లాడుతూ అంబెద్కర్ యావత్ భారత దేశానికి దిశా నిర్దేశం చేసిన గొప్ప మహనీయుడు అని కొనియాడారు

## అంబేద్కర్ అడుగుజాడల్లో నడవాలి..

### సర్పంచ్ ధార నరసింహ.



**మహేశ్వరం, ఏప్రిల్ 14, పోరు తెలంగాణ న్యూస్ ప్రతినిధి:** అంబేద్కర్ అడుగుజాడలో ప్రతి ఒక్కరు నడవాలని గొల్లూరు గ్రామ సర్పంచ్ ధార నరసింహ పేర్కొన్నారు. మంగళవారం అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి గొల్లూరు గ్రామ పెద్దలతో కలిసి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రపంచ దేశాలు హర్షించదగ్గ నాయకుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని చెప్పారు. అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో గొల్లూరు అంబేద్కర్ సంఘం నాయకులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, యువకులు పాల్గొన్నారు.

## అమీర్ పేట్ బి ఆర్ ఎస్ పార్టీ నూతన కార్యవర్గం ఎన్నిక..



**మహేశ్వరం, ఏప్రిల్ 14, పోరు తెలంగాణ న్యూస్ ప్రతినిధి:** అమీర్ పేట్ బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ కార్యవర్గాన్ని సహకార బ్యాంకు వైస్ చైర్మన్ దేవరంపల్లి వెంకటేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో నూతన కమిటీని మంగళవారం నియమించారు. గౌరవాధ్యక్షులు ఎర్ర ప్రవీణ్ కుమార్, కార్యనిర్వాక అధ్యక్షులు నీరటి జగన్, ప్రధాన కార్యదర్శి ఎర్రవల్లి దేవేందర్ గౌడ్ ఉపాధ్యక్షులు దేవేందర్, బాలరాజ్ కోశాధికారి రాజు కార్యవర్గ సభ్యులు వర్కల అంజయ్య, తాళ్ల మహేష్ గౌడ్ అమీర్పేట్ యూత్ కమిటీ గౌరవాధ్యక్షుడుగా చాకలి ప్రభు, కార్యనిర్వాక అధ్యక్షులు చాకలి శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి అబ్బాని మణికంఠ చారి ఉపాధ్యక్షులు సాయి కుమార్ రెడ్డి, వినయ్ కుమార్ కోశాధికారి ఆవుల కమల్ కార్యవర్గ సభ్యులు దినకర్ నల్ల పవన్ బీసీ సెల్ గౌరవ అధ్యక్షులు తాళ్ల మల్లేష్ గౌడ్ ప్రధాన కార్యదర్శి కమల్ ప్రసాద్ ఉపాధ్యక్షులు కొత్తపల్లి రాజు, కంది పోచయ్య కోశాధికారి నేదునూరి లక్ష్మయ్య కార్యవర్గ సభ్యులు శేఖర్, శ్రీశైలం, కంది శ్రీశైలం ఎస్సీ సెల్ గౌరవాధ్యక్షులు హైతాబాద్ శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి నల్ల పవన్ కుమార్ ఉపాధ్యక్షులు ఎర్ర రాణ ప్రతాప్ లను ఎన్నుకున్నారు.

## చెన్నూరు మండలంలో ఘనంగా అంబేద్కర్ జయంతి.




**పోరు తెలంగాణ ప్రతినిధి మంచిర్యాల జిల్లా:** చెన్నూరు మండల కేంద్రంలో అదేవిధంగా చెన్నూరు వ ం ం ఢ ల ం కిష్టంపేట,ఎర్రగుంటపల్లి,పొక్కూరు సుద్దాల గ్రామాలలో రాజ్యాంగ రచయిత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు బుర్ర రాజశేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఫరీద్ పేట్ లోఘనంగా అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు.



**పాల్వంచ -(పోరు తెలంగాణ న్యూస్)ఏప్రిల్:** కామారెడ్డి జిల్లా పాల్వంచ మండలం ఫరీద్ పేట్ గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు డి.రాజయ్య ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని వారి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా పాల్వంచ కాంగ్రెస్ మండల అధ్యక్షులు పల్లె రమేష్ గౌడ్ మాట్లాడుతూ భారత దేశంలో ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొని, అవమానానికి గురై ఈరోజు ప్రపంచ మేధావిగా, భారతరత్న, భారతదేశానికి చక్కటి రాజ్యాంగాన్ని అందించిన మేధావి, భారతదేశంలో పుట్టిన ప్రతి ఒక్కరికి హక్కులను కల్పించినటువంటి మహా శిల్పి, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, ఆయన చూపిన అడుగుజాడల్లో నడుస్తూ ప్రతి ఒక్కరూ అంబేద్కర్ ఆశల కోసం పనిచేయాలని మాట్లాడడం జరిగినది. ఈరోజు గ్రామ సర్పంచిగా ఒక మహిళను ఎన్నుకోవడానికి గల హక్కును, అదేవిధంగా మహిళలకు అన్ని రంగాల్లో సమాన అవకాశాలను తను రచించిన రాజ్యాంగం వలన ఈ రోజుల్లో మహిళలు అన్ని రంగాలలో సమాన హక్కులను పొందుతున్నారని, అదే విధంగా అంబేద్కర్ ఆశయాలను నెరవేర్చుటకు అందరూ కలిసి పని చేయాలని మాట్లాడడం జరిగినది. మరియు గ్రామ సర్పంచి జీడిపల్లి నరసింహారెడ్డి మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాతగా, భారతదేశ ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహోన్నత నాయకుడు, ప్రజాస్వామ్య స్ఫూర్తికి ప్రతీకగా నిలిచిన మహానుభావుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన అధ్యక్షులు డి. రాజయ్య ఉప సర్పంచ్ కోల బాలా గౌడ్ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ ముత్తయ్య గారి గోపాల్ రెడ్డి, వార్డు సభ్యులు దేవోల్లా ప్రత్యూష, పెరమండ్ల నరసింహులు, తైరంచ రమాదేవి, జనపాల శ్రీకాంత్, మేకల మహేశ్వరి, తమ్మడి స్వామి, బట్టింకి రాజు, కంఠం రేఖ, యువజన నాయకులు దీపక్ గౌడ్ మాజీ డైరెక్టర్ బైండ్ల కళావతి రామస్వామి, సెక్రెటరీ లావణ్య, కారోబార్ రవీందర్, ఫీల్డ్ అసిస్టెంట్ కే భూమేష్. బట్ట లక్ష్మీ నర్స్, మల్లెపూల శ్రీకాంత్ గౌడ్, డి లక్ష్మణ్ ముత్తయ్య గారి మహేందర్ రెడ్డి పరమేష్, రాజిరెడ్డి, రాగుల రమేష్ గుంటి చంద్రశేఖర్, బట్ట రాజు, సంటోల్ల మల్లేష్, సంటోల్ల రామదాసు, ఏంకొల్ల బాల్నర్సు, సాకలి గంగయ్య,జర్నలిస్ట్ డి.రాములు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు, అంబేద్కర్ యువజన నాయకులు యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# AIYF ఖమ్మం జిల్లా సమితి

రాజ్యాంగాన్ని కాపాడటం ప్రతి పౌరుడి బాధ్యత

సమానత్వం ,స్వేచ్ఛ ,సౌభ్రాతృత్వం, మూల సూత్రాలతో

రూపొందిన రాజ్యాంగాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి పౌరుడుది

రాజ్యాంగ పరిరక్షణే అంబేద్కర్ కు నిజమైన నివాళి

బిబిబిఅఖిల భారత యువజన సమాఖ్య(ఋఅఎట )జాతీయ

సమితి సభ్యులు నానబాల రామకృష్ణ

ఎ.ఐ.వై.ఎఫ్,ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ 135వ జయంతి

**పోరు తెలంగాణ, ఖమ్మం జిల్లా బ్యూరో నాగకృష్ణ , ఏప్రిల్ -14:** ఖమ్మం నగరంలోని జడ్పీ సెంటర్లో అంబేద్కర్ విగ్రహాశీ వద్ద ఏఐవైఎఫ్ ఖమ్మం జిల్లా సమితి నివాళులర్పించడం జరిగింది ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి నానబాల రామకృష్ణ మాట్లాడుతూ రాజ్యాంగ పరిరక్షణే అంబేద్కర్ కు నిజమైన నివాళి అని ఎఐవైఎఫ్, నేత అన్నారు. ఎఐవైఎఫ్,ఆధ్వర్యంలో ఘనంగా భారత రాజ్యాంగ నిర్మాత డా. బి ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు, ఖమ్మం జడ్పీ సెంటర్ ప్రధాన కూడలి వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏ.ఐ.వై.ఎఫ్. జిల్లా ప్రధాన కార్యదర్శి నానబాల రామకృష్ణ మాట్లాడుతూ అంబేద్కర్ రాజ్యాంగాన్ని (2)రెండు సంవత్సరాల 11 నెలల 18 రోజులుఅనేకవిషయాలను క్రోడీకరించి నిర్మించిన భారత రాజ్యాంగం దేశానికి దిక్సూచి అని, ప్రజాస్వామ్యానికి పునాది అని పేర్కొన్నారు. సమానత్వం, స్వేచ్ఛ, సౌభ్రాతృత్వం అనే మూల సూత్రాలతో రూపొందిన రాజ్యాంగాన్ని నేడు కేంద్ర ప్రభుత్వం, =ూా భావజాలం ద్వారా బలహీనపరిచే ప్రయత్నాలు జరుగుతున్నాయని తీవ్రంగా ఖండించారు. ప్రజల హక్కులను కించపరుస్తూ, రాజ్యాంగ సంస్థలను దెబ్బతీసే విధానాలు అమలు చేస్తున్న ప్రస్తుత పాలకులు, దేశాన్ని ప్రమాదకర దిశలో నడిపిస్తున్నారని విమర్శించారు. ముఖ్యంగా విద్య, ఉపాధి, రిజర్వేషన్లు, మైనారిటీ హక్కులపై జరుగుతున్న దాడులు అంబేద్కర్ ఆశయాలకు వ్యతిరేకమని తెలిపారు. రాజ్యాంగాన్ని కాపాడటం ప్రతి పౌరుడి బాధ్యత అని, ప్రజాస్వామ్యాన్ని రక్షించేందుకు యువత ముందుకు రావాలని,అంబేద్కర్ చూపిన మార్గంలో సామాజిక న్యాయం సాధించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏ.ఐ.వై.ఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గణపారపు ఉపేందర్ , జిల్లా సహాయ కార్యదర్శి మామిండ్ల శ్రీనాథ్ రెడ్డి, మరో సహాయ కార్యదర్శి చింతల రమేష్, కటుకూరీ సతీష్ రెడ్డి, కోశాధికారి కొల్లి రవి ,తదితరులు పాల్గొన్నారు.



# డా. బి.ఆర్. అంబేద్కర్ ఆశయ సాధనతో దేశాభివృద్ధి సాధ్యం.

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**పోరు తెలంగాణ ప్రతినిధి మంచిర్యాల జిల్లా,ఏప్రిల్ 14, 2026:** రాజ్యాంగ నిర్మాత, సమానత్వ సమాజం కోసం కృషి చేసిన మహనీయుడు డా. బి.ఆర్. అంబేద్కర్ ఆశయ సాధన తో దేశాభివృద్ధి సాధ్యమని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. డా. బి.ఆర్. అంబేద్కర్ 135 వ జయంతిని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని ఐ.బి చౌరస్తాలో జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు చాతరాజుల దుర్గాప్రసాద్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్, వివిధ బి. సి. సంఘాల నాయకులతో కలిసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించిన అనంతరం నస్పూర్ లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి డి.సి.పి. ఎ.భాస్కర్, జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య, ఇన్చార్జ్ జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీనివాస్ రావు, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు చాతరాజుల దుర్గాప్రసాద్, వివిధ బిసి సంఘాల నాయకులతో కలిసి హాజరై కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత, దళిత, బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి డా. బి.ఆర్. అంబేద్కర్ దేశానికి అందించిన సేవలు సదా స్మరణీయమని తెలిపారు. భారతదేశ స్వాతంత్ర ఉద్యమంలో తన వంతు పాత్ర పోషించడమే కాకుండా సమాజంలో సమానత్వం, మహిళల అభివృద్ధి, కుల, మత, వర్ణ, వర్గ ప్రాంత విభేదాలు లేకుండా దేశ పౌరులుగా అందరూ సమానమైన అని తెలుపుతూ రాజ్యాంగ రచన చేశారని, విద్యాభివృద్ధికి ప్రాధాన్యత ఇచ్చారని తెలిపారు. ఆనాటి సమాజంలోని అసమానతలను ఎదుర్కొని ఉన్నత విద్యను అభ్యసించి, సమాన అవకాశాల కోసం రాజ్యాంగాన్ని రచించారని తెలిపారు. మన దేశ రాజ్యాంగం వివిధ దేశాల రాజ్యాంగాల ప్రేరణతో రూపొందించబడిందని, తద్వారా నేడు దేశ పరిపాలన సులభతరమైందని తెలిపారు. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారతదేశంలో రాజ్యాంగం అందరికీ ఆదర్శంగా నిలిచిందని తెలిపారు. సంక్షేమ పథకాల అమలు రాజ్యాంగం ప్రకారమే జరుగుతోందని, ప్రతి ఒక్కరికీ చదువుకునే హక్కు, స్వేచ్ఛగా జీవించే హక్కులు రాజ్యాంగం ద్వారా కల్పించబడిందని తెలిపారు. డి సి పి మాట్లాడుతూ డా. బి.ఆర్. అంబేద్కర్ విశ్వ మానవతావాది అని, అందరి వాడని తెలిపారు. తాను ఎదుర్కొన్న కష్టాలు మరెవ్వరూ అనుభవించకూడదనే సంకల్పంతో సమానత్వానికి పునాది వేశారని తెలిపారు. మహిళలకు అవకాశాలు కల్పించడం, కార్మికులకు 8 గంటల పని విధానం అమలు, ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడం వంటి కీలక సంస్కరణలకు కృషి చేశారని అన్నారు. అనంతరం డా. బి.ఆర్. అంబేద్కర్ పై తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు బీర్పూర్ శ్రీనివాస్ రచించి, మామిళ్ళ లచ్చన్న ఆలపించిన గీతాన్ని ఆవిష్కరించారు. అంబేద్కర్ గొప్పతనాన్ని ప్రతిబింబిస్తూ విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, పాటలు, నాటకాలు అందరినీ అలరించాయి. కులాంతర వివాహాలు చేసుకున్న జంటలకు ప్రోత్సాహకాలు అందజేశారు. అంతకుముందు రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ కర్మాగార, గనులు భూగర్భ శాఖామంత్రి గడ్డం వివేకానంద మంచిర్యాల పట్టణంలోని ఐ. బి. చౌరస్తాలో గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. తదనంతరం మంచిర్యాల నియోజకవర్గ శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ దర్ని మధుకర్, అధికారులు, ప్రజా ప్రతినిధులతో కలిసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమాలలో సంబంధిత శాఖల అధికారులు, బి.సి. సంఘాల ప్రతినిధులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.






# మహిళల ఆర్థిక అభివృద్ధి దిశగా ప్రభుత్వం చేయూత.



## రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేక్.

**పోరు తెలంగాణ ప్రతినిధి మంచిర్యాల జిల్లా,ఏప్రిల్ 14, 2026:** రాష్ట్రంలోని మహిళల ఆర్థిక అభివృద్ధి దిశగా ప్రభుత్వం చేయూత అందిస్తుందని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద అన్నారు. మంగళవారం జిల్లాలోని చెన్నూర్ మండల కేంద్రంలో గల మైనారిటీ ఫంక్షన్ హాల్ లో జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ, అసోసియేషన్ ఆఫ్ లేడీ ఎంటర్ప్రెన్యూర్స్ ఆఫ్ ఇండియా సంస్థ ఆధ్వర్యంలో స్వయం సహాయక సంఘాల మహిళలకు ఏర్పాటు చేసిన కుట్టు శిక్షణ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య, అలీప్ సంస్థ సంయుక్త కార్యదర్శి కవిత రాజేష్, జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి నీరటి రాజేశ్వరి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు, రాంప్ ప్రాజెక్టు అధికారి మహమ్మద్ ఖాసీం, చెన్నూర్ మండల తహసిల్దార్ మల్లికార్జున్, మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణ, మున్సిపల్ చైర్ పర్సన్ పెద్దింటి పద్మ, వైస్ చైర్ పర్సన్ వినీత్ లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ మహిళల సంక్షేమం, ఆర్థిక అభివృద్ధి దిశగా ప్రభుత్వం చేయూత అందించి ప్రోత్సహిస్తుందని తెలిపారు. ఈ క్రమంలో చెన్నూర్ కు 400 కుట్టు మిషన్లను కేటాయించి మహిళలకు శిక్షణ అందించడం జరుగుతుందని తెలిపారు. స్వయం సహాయక సంఘాల మహిళలను వివిధ వ్యాపార రంగాలలో రుణ సదుపాయం కల్పించి ప్రోత్సహించడం జరుగుతుందని, ఈ క్రమంలో కుట్టు శిక్షణ పొందిన మహిళలు స్వయం ఉపాధి పొందాలని, కుటుంబ అభివృద్ధికి కృషి చేయాలని తెలిపారు. స్వయం సహాయక సంఘాల మహిళలకు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థినీ విద్యార్థుల ఏకరూప దుస్తులను తయారు చేసేందుకు కల్పించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్నారని, ఇదే తరహాలో భవిష్యత్తులో మరిన్ని అవకాశాలు కల్పించడం జరుగుతుందని, పనిలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని తెలిపారు. డా. బి.ఆర్. అంబేద్కర్ రచించిన రాజ్యాంగంలో మహిళ రిజర్వేషన్ పొందుపరిచారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళలు కుటుంబ యజమానిగా గుర్తిస్తూ ఇందిరమ్మ ఇండ్లు, మహాలక్ష్మి పథకంలో ఉచిత బస్సు ప్రయాణం, 500 రూపాయలకు రాయితీ గ్యాస్, గృహజ్యోతి పథకంలో 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రేషన్ కార్డు అందించి ప్రజా సంక్షేమానికి కృషి చేస్తుందని తెలిపారు. బ్యాంకు లింకేజీ ద్వారా దాదాపు 3 వేల కోట్ల రుణ సదుపాయం కల్పించి మహిళల ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటు అందించడం జరిగిందని తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కుట్టు మిషన్ల కోసం దరఖాస్తు చేసుకున్న అర్హులందరికీ మిషన్లను అందించడం జరిగిందని, అర్హత కలిగి కుట్టు మిషన్ రానివారు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. మహిళల ఆర్థిక అభివృద్ధిలో భాగంగా స్వయం ఉపాధి కల్పించేందుకు కుట్టు మిషన్లు అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఇందిరమ్మ ఇండ్లు వంటి అనేక పథకాలను అమలు చేస్తుందని, బ్యాంకు లింకేజీ ద్వారా స్వయం సహాయక సంఘాలకు రుణ సదుపాయం కల్పించి ఆర్థిక అభివృద్ధికి ప్రోత్సహిస్తుందని తెలిపారు. రుణం పొందిన సంఘాల మహిళలు సకాలంలో తిరిగి చెల్లించినట్లయితే మళ్లీ రుణం పొందే అవకాశం ఉంటుందని తెలిపారు. ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా మహిళల ఆర్థిక అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందని, వివిధ రకాల వ్యాపారాలలో మహిళల భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు. మైనారిటీ సంక్షేమ శాఖ ద్వారా ఏర్పాటుచేసిన 15 రోజుల శిక్షణ కార్యక్రమంలో అందించిన శిక్షణను మహిళలు సద్వినియోగం చేసుకొని స్వయం ఉపాధి పొందాలని తెలిపారు. అంతకుముందు చెన్నూర్ మండలం సోమనపల్లి లో చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం విద్య అభివృద్ధికి అనేక కార్యక్రమాలు చేపట్టి విద్యారంగాన్ని బలోపేతం చేస్తుందని తెలిపారు. ఇందులో భాగంగా నియోజకవర్గానికి ఒక ఇంటిగ్రేటెడ్ పాఠశాల ఏర్పాటులో భాగంగా సోమనపల్లిలో చేపట్టిన పాఠశాల నిర్మాణ పనులపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. జూనియర్, సీనియర్ విద్యార్థులకు ప్రత్యేక వసతి గృహాలు, అంతర్గత రహదారులు, విద్యుత్ సరఫరా ఇతరత్రా అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. పాఠశాల నిర్మాణంలో 3 బదిలీలలో పనులు చేయించాలని, 400 మంది కార్మికులతో పనులను వేగవంతం చేయాలని తెలిపారు. నిర్మాణానికి కావలసిన సామాగ్రి, ఇసుక ఇతర అన్ని సమకూర్చేందుకు చర్యలు తీసుకుంటామని, ఈనెల 28వ తేదీ నుండి జూన్ 28వ తేదీ వరకు పాఠశాలకు సంబంధించి అన్ని పనులను ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తో కలిసి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాల సముదాయం సంబంధిత పటాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమాలలో సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# నర్సింగాపూర్ లో రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ జయంతి వేడుకలు.





**పోరు తెలంగాణ ప్రతినిధి మంచిర్యాల జిల్లా:** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ . బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు భీమారం మండలం నర్సింగపూర్ గ్రామపంచాయతీలో ఘనంగా నిర్వహించబడ్డాయి. కాసిపేట రవి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ వేడుకల్లో , నీలాల తిరుపతి (చిన్న), నీలాల దుర్గయ్య, నీలాల తిరుపతి, నీలాల పోశం, గాదన వేణి మల్లేష్, దుర్గం శ్రీనివాస్, , కుంభాకర్ సుధాకర్, నీలాల బాపు మేస్త్రి చెవుల నరేందర్, మారపాక రాజేష్ నీలాల పవన్, మహిళలు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచ్ పెద్దల, రూప బాపు, గ్రామ కార్యదర్శి క్రాంతి తేజ, 8వ ,వార్డ్ మెంబర్ నీలాల నరేందర్ హాజరై అంబేద్కర్ ఆశయాలను ప్రజలు ఆచరించాలని సూచించారు. ఈ సందర్భంగా నీలాల రాజమల్లు, నాయకులు మాట్లాడుతూ అంబేద్కర్ చూపిన సమానత్వ మార్గం సమాజానికి దిక్సూచి అని పేర్కొన్నారు. వేడుకలు గ్రామంలో ఉత్సాహభరిత వాతావరణంలో జరిగాయి.

# ఇండ్ల గణన ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలి.

## జన గణన తెలంగాణ రాష్ట్ర సంచాలకులు భారతి హోళ్ళికేరి.





**పోరు తెలంగాణ ప్రతినిధి మంచిర్యాల జిల్లా,ఏప్రిల్ 13, 2026:** జన గణనలో భాగంగా చేపట్టనున్న ఇండ్ల గణన ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని జన గణన తెలంగాణ రాష్ట్ర సంచాలకులు భారతి హోళ్ళికేరి అన్నారు. సోమవారం హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లతో ఇండ్ల గణన కార్యక్రమ నిర్వహణ ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర సంచాలకులు మాట్లాడుతూ జనగణన కార్యక్రమంలో భాగంగా మే 11వ తేదీ నుండి నిర్వహించే ఇండ్ల గణన ప్రక్రియను ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా పారదర్శకంగా నిర్వహించాలని తెలిపారు. ప్రక్రియ నిర్వహణలో భాగంగా ఇండ్ల జాబితా బ్లాక్ లను రూపొందించాలని, ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్ల నియామకం, మండల స్థాయిలో శిక్షణ కార్యక్రమాలు పూర్తి చేయాలని తెలిపారు. ప్రక్రియ నిర్వహణలో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలని, ఇండ్ల గణన, జనగణన జాబితా ప్రకారం అర్హులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడంలో దోహదపడతాయని తెలిపారు. జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ నుండి జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ హాజరు కాగా, వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య, మున్సిపల్ కమిషనర్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జన గణన కార్యక్రమంలో భాగంగా చేపట్టనున్న ఇండ్ల గణన కార్యక్రమాన్ని నిబంధనల ప్రకారం అధికారుల సమన్వయంతో పకడ్బందీగా చేపడతామని తెలిపారు. జిల్లాలో గుర్తించబడిన ఇండ్ల జాబితా బ్లాక్ లలో ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్ల సమన్వయంతో ఇండ్ల గణన ప్రక్రియ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఇందు కొరకు నియమించబడిన ఎన్యూమరేటర్లు, సూపర్వైజర్లకు త్వరలో శిక్షణ కార్యక్రమాలు నిర్వహించి, ప్రక్రియ నిర్వహణలో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహని ఆవిష్కరణ చేసిన వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్





**పోరు తెలంగాణ జూలూరుపాడు ప్రతినిధి సురేష్:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండల కేంద్రంలోని చంద్రుగొండ క్రాస్ రోడ్డు వద్ద అంబేద్కర్ గారి జయంతి సందర్భంగా నూతన విగ్రహాని వైరా శాసనసభ్యులు మాలోతు రాందాస్ నాయక్ ఆవిష్కరించారు అనంతరం ఆయన మాట్లాడుతూ సమాజంలోని అణగారిన వర్గాల హక్కుల కోసం అహర్నిశలు పోరాడిన మహానుభావుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని ఆయన చూపించిన సమానత్వ మార్గం,సామాజిక న్యాయం సిద్ధాంతాలు ఈ దేశానికి మార్గదర్శకాలు.భారత రాజ్యాంగ నిర్మాతగా ఆయన చేసిన సేవలు అపారమైనవి.అంబేద్కర్ గారి ఆశయాలను ఆచరణలో పెట్టి,సమాజంలో ఉన్న అసమానతలను తొలగించి, అందరికీ సమాన అవకాశాలు కల్పించే దిశగా అందరూ కలిసి ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ అభిమానులు,నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా అన్నదానం.....



**భద్రాచలం ఏప్రిల్ 14 పోరు తెలంగాణ జిల్లా ప్రతినిధి కూరపాటి దాసు:** స్థానిక భద్రాచలం అంబేద్కర్ సెంటర్ నందు మాల మహానాడు, దళిత మహానాడు, దళిత ప్రజా సంఘం, ప్రజా సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ప్రపంచ మేధావి బిఆర్ అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవాన్ని అన్నదాన కార్యక్రమంతో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా భద్రాచలం ట్రాఫిక్ ఎస్ఐ, వెహికల్ ఇన్స్పెక్షన్ వెంకట్ పుల్లయ్య మాట్లాడుతూ... ప్రపంచంలో అత్యధిక డిగ్రీలు పొంది అన్ని దేశాలలో విగ్రహాల రూపంలో కొనియాడుతున్న మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని, అంబేద్కర్ ని ఒక కులంతో ఎప్పుడు చూడొద్దని అన్ని వర్గాలకు ఆదర్శంగా నిలిచిన మహనీయుడు గానే కొనియాడాలని అన్నారు. అదేవిధంగా మాల మహానాడు జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లాడి పౌల్ రాజ్ మాట్లాడుతూ. నిమ్న కులాల అంటరానితనాన్ని నిరక్షరాస్యతను చీల్చి చెండాడి చదువు అనే ఆయుధాన్ని అందరికీ అందించిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని ఉన్నారు. ఈరోజు డాక్టర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా మా సంఘాలకు సహకరించిన ప్రముఖులకు పాత్రికేయులకు అభిమానులకు ప్రత్యేకంగా అభినందనలు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దళిత మహానాడు జిల్లా అధ్యక్షుడు అల్లాడి జయరాజ్, ప్రజా సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు అందే హరీష్, పాల్గొన్నారు

